

## రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 32

సహర్
ఉ॥ 05 : 08

## శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం మహోత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

భక్తులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్




16వ పేజీలో...


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 19, మార్చి 2024 | 16 పేజీలు


# ఖనిజ దోపిడీ



## ఆంధ్రాకు తరలిపోతున్న తెలంగాణ ఖనిజ సంపద

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ఉమ్మడి ఖమ్మం జిల్లాని సస్యశ్యామలంగా మార్చేందుకు సుమారు రూ.23వేల కోట్ల భారీ వ్యయంతో ప్రారంభించిన సీతారామసాగర్ భారీ నీటి పారుదల శాఖ ప్రాజెక్టు.. దోచుకున్నవారికి దోచుకున్నంత అనే రీతిన కింది స్థాయి నుండి పై స్థాయి అధికారులతో పాటు అప్పటి అధికార పార్టీ నాయకులు సైతం జేబు సంస్థగా మారిపోయిందనే విమర్శలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భూనిర్వాసితులకు చెల్లింపుల్లో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న రెవెన్యూ వ్యవస్థ, ప్రాజెక్టు మొదలుపెట్టినప్పటి నుండి నేటి వరకు అడుగడుగునా అవినీతికి పాల్పడుతున్న సీతమ్మసాగర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లపై అనేక ఆరోపణలు ఉన్నాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే అనేక నెలలుగా సీతమ్మసాగర్ కాలువ తవ్వకాల్లో వచ్చిన మట్టిని అమ్ముకుంటున్నారని రాత్రులు, పగలు తేడా లేకుండా మట్టి మాఫియా ఇంజనీరింగ్ అధికారుల అనుమతితో వందల కొలది టన్నుల మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి..

అంతే కాకుండా అనేక చోట్ల అక్రమ మట్టిని రవాణా చేస్తున్న లారీల సైతం పట్టుకొని పోలీసులు కేసులు నమోదు చేసిన దాఖలాలు లేకపోలేదు. ఇట్టి అవినీతి సరిపోదన్నట్టుగా కొత్త తరహా అవినీతికి తెరలేపిన ఇంజనీరింగ్ విభాగం, మైనింగ్ శాఖ, మెట్టల మాఫియా ఆలోచనలను చూస్తే సభ్యసమాజం ఆశ్చర్యానికి గురికాక తప్పదు. గత ప్రభుత్వ హాయంలో కలెక్టర్‌గా పనిచేసిన అనుదీప్ దురిశెట్టి సమయంలో సీతమ్మ సాగర్ కాలువ తవ్వకాలల్లో

- సీతారామ ప్రాజెక్ట్ ముసుగులో అక్రమ మెటల్ దందా
- ఇంజనీరింగ్ అధికారుల కనుసన్నల్లోనే అవినీతి భాగోతం
- గేట్లు తెరిచిన తెలంగాణ అధికారులు
- చోద్యం చూస్తున్న మైనింగ్ శాఖ
- చక్రం తిప్పుతున్న రాజకీయ నాయకులు



2వ పేజీలో...



## ప్రభుత్వ మెడికల్ కాలేజీలో విద్యార్థుల ధర్నా

16లో...

## ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్ పరీక్షలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 18 – ప్రభాతవార్త:

వివరాలు లోపలి పేజీల్లో

## ఉమ్మడి జిల్లాకు.. పదవుల పంట



### ముగ్గురు మంత్రులు, ఐదుగురు చైర్మన్లు
### ఉమ్మడి జిల్లా రోడ్లపై ఇక బుగ్గ కార్ల జాతర





**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు ఉమ్మడి ఖమ్మంజిల్లా మెడలో పదవుల దండ వేసింది. మూడు ప్రధానమైన మంత్రి పదవులు ఇచ్చిన సర్కారు ఇప్పుడు తాజాగా ఐదు కార్పొరేషన్ చైర్మన్ పదవులు కూడా ఇచ్చేసింది. రాష్ట్ర స్థాయి బుగ్గ కార్లు ఇక ఉమ్మడి ఖమ్మం రోడ్లపై రయ్యిన తిరగనున్నాయి. ఐదు చైర్మన్ పదవుల్లో రెండు పదవులు వైరాకే రావటం విశేషం. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా తొమ్మిది స్థానాల్లో కాంగ్రెస్ దాని మిత్రపక్షమైన సిపిఐని గెలిపించి ఉమ్మడి జిల్లా ప్రజలు రికార్డు సృష్టించారు. కాగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానమైన మూడు మంత్రి పదవులు ఏకంగా డిప్యూటీ సీఎం రెవెన్యూ వ్యవసాయ మార్కెటింగ్ శాకల మంత్రి పదవులను ఖమ్మం జిల్లాకే కేటాయించింది. ఇప్పుడు తాజాగా ఐదు కార్పొరేషన్ చైర్మన్ పదవులను కేటాయించి ఉమ్మడి ఖమ్మంజిల్లా పట్ల కాంగ్రెస్ అధిష్టానానికి ఉన్న అభిమానాన్ని చాటుకుంది.




2లో...

## నకిలీ నోట్ల.. కలకలం




**కొత్తగూడెం క్రైం,– ప్రభాతవార్త:** 'నకిలీ... నకిలీ... నకిలీ...'' ఏది చూసినా... ఎక్కడ చూసినా నకిలీ అనే మాట ఇప్పుడు కామన్ అయిపోయింది... అయితే ఇన్ని రోజులుగా ఒక వస్తువుకు డూప్‌గా మరో వస్తువును తయారు చేయడం... మార్కెట్‌లో ఆ వస్తువుకు డూప్‌గా మరో వస్తువును తయారు చేసి సేమ్ బ్రాండ్ వస్తువులని చెప్తూ అమాయక ప్రజలను మోసంచేయడం పరిపాటిగా మారింది. అయితే వస్తువులను నకిలీ చేసే వారు ఇప్పుడు కరెన్సీ నోట్లను కూడా నకిలీ చేసేస్తున్నారు. ఇది ఎప్పటినుంచో జరుగుతున్నా కానీ అక్కడక్కడ నకిలీనోట్లు తారసపడుతున్నాయి.

4లో...

# ఖనిజ దోపిడి

**(మొదటి పేజీ తరువాయి..)**

వచ్చిన నాసిరకం మెటల్‌ను క్రషర్‌గా మార్చి ప్రాజెక్టు పనులకు వాడుకొనుటకు అనుమతి కల్పించారని చెప్పుకుంటూ అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామ పంచాయితి పరిధిలో క్రషర్ మిల్లులను ఏర్పాటు చేశారు. ఈ క్రషర్ ద్వారా వేల టన్నుల్లో మెటల్‌ను సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులతో పాటు వివిధ అభివృద్ధి పనులకు, ప్రైవేట్ నిర్మాణ రంగాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**ఆంధ్రాకు తరలిపోతున్న తెలంగాణ ఖనిజ సంపద:**

గత కొంత కాలంగా అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామం వద్ద ఏర్పాటు చేసిన అనుమతులు లేని అక్రమ క్రషర్ మిల్లు ద్వారా సీతమ్మసాగర్ కాలువ తవ్వకాల్లో వచ్చిన వేలాది టన్నుల నాసిరకం మెటల్‌ను క్రషర్ బట్టి రాత్రుల సమయంలో భారీ వాహనాల ద్వారా భద్రాచలం మీదుగా ఆంధ్ర ప్రాంతంలోని నెల్లిపాక.. చింతూరు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులకు తరలిస్తున్నారు. ఈ విధంగా తెలంగాణకు సంబంధించిన ఖనిజ సంపదను ఆంధ్రాకు తరలించి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకోవటంలో ప్రధాన పాత్ర సీతమ్మసాగర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మైనింగ్‌శాఖ అధికారులు మెటల్ మాఫియాతో మిలాఖత్ అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం మారిన తర్వాత సీతమ్మసాగర్ పనులు నిలిపివేసి జరిగిన అవినీతిపై విచారణ చేపట్టింది. సీతమ్మసాగర్ పనులు జరగకపోయినా రాత్రుల సమయంలో యదేచ్ఛగా క్రషర్ పనుల నిర్వహిస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో యదేచ్ఛగా రోజుకి 15 నుంచి 20 భారీ వాహనాల ద్వారా మెటల్ తరలిపోతున్నది. ఇంత జరుగుతున్నా ఏ ఒక్కరోజు మైనింగ్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు కనిపించడం లేదు.

**గేట్లు తెరిచిన తెలంగాణ అధికారులు:-**

అశ్వాపురం మండలం నుండి బయలుదేరి భద్రాచలం బ్రిడ్జి వద్ద ఉన్న చెక్‌పోస్టులను దాటుకుంటూ యధేచ్ఛగా ఆంధ్రాలోకి ప్రవేశిస్తున్నా అక్రమ క్రషర్ లారీల వైపు కన్నెత్తి చూసిన అధికారులు ఎవ్వరు లేరంటే ఆశ్చర్యం కలుగుతుంది. అధికారులందరికి తెలిసి బహిరంగంగా ప్రతిరోజు 15 నుంచి 20 లారీలు మెటల్ తరలిపోతున్న ఏనాడు ఇటు మైనింగ్ శాఖ కాని, రెవిన్యూశాఖ కాని, రోడ్డు రవాణాశాఖ కాని, అటు పోలీస్ శాఖ కాని, టిఎస్‌డిఎంసి వారు కాని పట్టించుకోవడం లేదంటే తెలంగాణ అధికారులు ఖనిజ సంపద ఆంధ్రాకు తరలిపోవడానికి గేట్లు తెరిచినట్లేనని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఇప్పటికైనా ఇటు అధికారులు, అటు అధికారపార్టీ ప్రజాప్రతి నిధులు ఇంతటి భారీ స్థాయిలో జరుగుతున్న అక్రమ మెటల్ దందాపై దృష్టి కేంద్రికరించి ప్రభుత్వ ఖజానాకు నష్టం జరగకుండా కాపాడాలని ప్రజా సంఘాలు కోరుకుంటున్నారు.

# ఉమ్మడి జిల్లాకు పదవుల పంట

**(మొదటి పేజీ తరువాయి..)**

కాంగ్రెస్ పార్టీ విజయం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసిన మల్లు భట్టి విక్రమార్కకు డిప్యూటి సిఎం పదవితో పాటు ఆర్థిక, ఇంధన వనరుల శాఖలను కూడా కేటాయించిన సర్కారు, సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వ్యవసాయ గిడ్డంగులు, సహకార శాఖలను కేటాయించిన విషయం తెలిసిందే. కాగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి గులాబీ పార్టీ తరపున ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనంటూ భీషణ ప్రతిజ్ఞ చేసి అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కంగు తినిపించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కూడా ప్రాముఖ్యం కలిగిన రెవిన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖలను కేటాయించింది. ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఒక సంచలనం అయితే, ఒకే ఉమ్మడి జిల్లాకు మూడు మంత్రి పదవులు కేటాయించడం కూడా అంతే సంచలనం అనే చర్చ జరిగింది. ఇప్పుడు తాజాగా వివిధ కార్పొరేషన్లకు చైర్మన్ పదవులు కూడా ప్రభుత్వం ప్రకటించింది. వాటిలో ఐదు చైర్మన్ పదవులు ఉమ్మడి జిల్లాకే రావడం విశేషం. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పి.వీరయ్యకు అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించారు. అదే విధంగా హైదరాబాదులో ఉంటున్న వైరాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాయుడు సత్యం హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమింపబడ్డారు. కాగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పిసిసి సభ్యులు పాలేరు ఇంచార్జీగా ఉండి పాలేరు సీటు కోసం పోటిపడిన రాయల నాగేశ్వరరావుకు వేర్‌హౌసింగ్ చైర్మన్‌గా నియమించారు. అదే విధంగా రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన అనుచరుడుగా ఉన్న మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు గృహ నిర్మాణ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమింపబడ్డారు. ఇదిలా ఉంటే వైరా నివాసి హైదరాబాదులో ఉంటున్న మరో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నూతి వెంకటస్వామి తనయుడు నూతి శ్రీకాంత్ ఎన్‌ఎస్‌యు నుంచి యాక్టివ్‌గా అనేక పదవులను నిర్వహిస్తున్న శ్రీకాంత్‌కు బిసి కార్పొరేషన్ చైర్మన్ పోస్టును కేటాయించారు. మొత్తం మీద ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పార్లమెంటు ఎన్నికల నగరా మోగిన వేళ పదవుల పంట పండినట్లు అయింది.

# పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ



జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభం కాగా, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన నల్లగొండ జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ సెంట్ ఆల్ఫాన్స్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రానికి వెళ్ళి అక్కడ పరీక్షకు కేటాయించిన విద్యార్థులు, హాజరైన వారు, గైర్ హాజరైన విద్యార్థుల వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కే. బాలరాజులో అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ పరీక్ష కేంద్రంలో ఏ.బి రెండు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఏ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కేంద్రానికి 200 మంది విద్యార్థులను కేటాయించగా సోమవారం నాటి పరీక్షకు 199 మంది విద్యార్థులు హాజరయ్యారని ఒక్కరు మాత్రమే గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడ ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లను అనుమతించవద్దని, పోలీసు చెకింగ్ జాగ్రత్తగా చేయాలని, పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన తర్వాత కేంద్రంలోకి వదలాలని, ఇతరులు ఎవరిని పరీక్ష కేంద్రంలో అనుమతించవద్దని ఆదేశాలు జారీ చేశారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 109 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 107 రెగ్యులర్ పరీక్ష కేంద్రాలు, 2 ప్రైవేటు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 19302 మంది రెగ్యులర్ విద్యార్థులు, 413 మంది ప్రైవేటు విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన కలెక్టర్‌కు వివరించారు. జిల్లా విద్యా శిక్షణా సంస్థ ఆవరణలో ఉన్న విద్యాశాఖకు సంబంధించిన పలు భవనాలు ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ డీఈవోను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి ఇబ్బందులకు తావివ్వవద్దని, అన్ని కేంద్రాలలో అవసరమైన తాగునీరు, ప్రథమ చికిత్స వంటి ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రంలోకి ఎవరు సెల్ఫోన్లు తీసుకురావద్దని చెప్పారు. అలాగే పరీక్ష కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ అమల్లో ఉంటుందని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని చెప్పారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలని ఆమె ఆదేశించారు.

## స్థానిక భక్తులకు ఉచిత దర్శన నిర్ణయం అభినందనీయం

### -టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అజీమ్



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎల్. రమాదేవి స్థానిక భక్తులను దృష్టిలో పెట్టుకుని శ్రీస్వామి వారి ఉచిత దర్శనం కల్పించడమే కాకుండా ప్రత్యేక సమయాన్ని కేటాయించడం పట్ల తెలుగుదేశం పార్టీ మ హ బూ బా బా ద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎస్కె అజీమ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు భద్రాచలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక భక్తుల సౌకర్యార్థం రామాలయం ఈవో తీసుకున్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. ఆలయ అభివృద్ధికి ఈవో చేస్తున్న కృషి పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కంభంపాటి సురేష్‌కుమార్, కుంచాల రాజారాం, నూతలపాటి దాసన్న, పోటు వెంకటేశ్వర్‌రావు, కృష్ణ, రాము, శ్రీనివాస్, చుక్కమ్మ, గౌతమి, సీత, మణి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## సాకేతపురిలో ఆర్ఎస్ఎస్ కవాతు

**సారపాక, ప్రభాతవార్త :**



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) భద్రాచలం శాఖ వార్షికోత్సవంలో భాగంగా సాకేతపురి సారపాక గ్రామంలో పదసంచలన్ (రూట్‌మార్చ్) సోమవారం జరిగింది. 200ల మందికి పైగా గణవేష్ దారి స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ కవాతు సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయం నుంచి ప్రారంభమై గ్రామ పంచాయతీ కార్యాలయం, ఈస్ట్ గేట్ మీదుగా శ్రీసత్యనారాయణ స్వామి ఆలయం వద్ద పూర్తి అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ సహా వ్యవస్థా ప్రముఖ్, ప్రచారక్ గంటా తిరుమల పాల్గొని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ చేపూరి రామచంద్రరావు అధ్యక్షతన వహించగా జిల్లా కార్యవాహ పార్థసారథి, సహకార్యవాహ శ్రీరాం, సుబ్రహ్మణ్యం, వై.వెంకటేశ్వర్లు, అశోక్‌రెడ్డి, బసోజి వెంకటేశ్వర్లు, గుడికందుల శ్రీనివాస్, ఆవుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. నాగభూషణ శాస్త్రి వందన సమర్పణ చేశారు.

## వాహన తనిఖీలు చేపట్టిన జిల్లా ఎస్పీ

**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా, ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం, ఓటర్లను ప్రలోభ పెట్టే నగదు, మద్యం మరియు ఇతర వస్తువుల అక్రమ రవాణాకు చెక్ పెట్టడానికి జిల్లా పోలీసు యంత్రాగం గట్టి నిఘా పెడుతూ ముమ్మర తనిఖీలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈ క్రమంలో ఈ రోజు అనగా తేది. 18.03.2024 నాడు అందాజా 11.30 గం.ల సమయములో మిర్యాలగూడ పట్టణములోని ఈదుల గూడ చౌరస్తా వద్ద డిఎస్పీ, మిర్యాలగూడ రాజ శేఖర రాజు గారి ఆధ్వర్యములో శ్రీ జి. సుధాకర్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, మిర్యాలగూడ-1 టౌన్, బి. శ్రీనివాస్, సబ్ – ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, మరియు ఎస్‌సి-వి సైదులు, పిసిఎస్-జి హుస్సేన్, పి.నాగరాజు మిర్యాలగూడ-1 టౌన్ల సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా మిర్యాలగూడ టౌన్ నుంచి కోదాడ వైపు వెళ్తున్న టిఎస్09యుఇ2479 నెంబరు కలిగిన బోలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వాహనములో అందాజ అయిదు కోట్ల డెబ్బై మూడు లక్షల రూపాయల విలువ గల బంగారమును రవాణా చేస్తున్నట్లు గమనించి ఫ్లైయింగ్ స్క్వాడ్ ఫిర్యాదు మేరకు ఇట్టి వాహనమును, ముగ్గురు వ్యవక్తులను బంగారముతో సహా స్వాధీనములోనికి తీసుకుని విచారణ చేపట్టనైనదని తెలిపారు.

# దొడ్డా వెంకటేశ్వరరావు భౌతికఖాయానికి పువ్వాళ్ళ నివాళి

వైరా,మార్చి18,(ప్రభాతవార్త): సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ గ్రంధాలయ చైర్మన్ దొడ్డా వెంకటేశ్వరరావు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం వారు తుదిశ్వాస విడిచారు. వారి భౌతికఖాయానికి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దొడ్డా వెంకటేశ్వరరావు మరణించడం పట్ల తీవ్ర సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, కన్నెగంటి నగేష్, పెద్దప్రోలు లక్ష్మయ్య, పోలా శ్రీనివాసరావు, ఖమ్మం మీరా, కొమరనేని కిరణ్, బండారు నాగరాజు, వేముల కుమార్ తదితరులు



నివాళులు అర్పించారు.

# నేరాలు-దారుణాలు

## లారీ డ్రైవర్‌కు గాయాలు - ఆస్పత్రికి తరలింపు



కొత్తగూడెం అర్బన్, మార్చి 18 - (ప్రభాతవార్త): సోమవారం ఉదయం 5 గంటల సమయంలో క్రిస్టఫర్ అనే వ్యక్తి లారీ క్లీనర్‌గా విధులు నిర్వహించుకొని ఇంటికి నడచుకుంటూ వెళ్తున్నాడు. ఆ సమయంలో రుద్రంపూర్ జీఎం ఆఫీస్ మూలమలుపు దగ్గర గుర్తు తెలియని బైక్‌తో ఢీ కొట్టింది. దీంతో క్రిస్టఫర్‌కు తలకు, మడిమ, చేతులకు, కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు సమాచారం మేరకు 108 వాహనం అక్కడికి చేరుకుంది. వెంటనే ఈఎంటీ శిరీష, పైలెట్ హరిశంకర్‌లు క్రిస్టఫర్‌కు ప్రథమచికిత్స చేయించి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# పదో తరగతి పరీక్షలు ప్రారంభం

### ఏప్రిల్2 వరకు జరగనున్న పరీక్షలు

వైరా,మార్చి18,(ప్రభాతవార్త): ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. ఉదయం 9.35 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఫ్లైయింగ్ స్కాడ్‌లను నియమించారు. పరీక్ష జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ కేంద్రాలను మూసివేశారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు, సిబ్బంది సహా ఎవరిని ఎలక్ట్రానిక్ వస్తువులతో అనుమతించలేదు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటి సౌకర్యంతో పాటు పరీక్షా కేంద్రాల్లో హెల్త్ సిబ్బందని నియమించారు. పరీక్షా కేంద్రాల



వదనద 144 సెక్షన్ అమలు, పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వైరా మండలంలో 4 పరీక్షా కేంద్రాల్లో గవర్నమెంట్ హైస్కూల్‌లో 160 మంది విద్యార్థులు హాజరయ్యారు. జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ 176 మందికి 174 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇద్దరు గైర్హాజరయ్యారు. టిఎస్ఆర్ఎస్జ 145 మంది హాజరయ్యారు. టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్జ



230 మంది విద్యార్థులకు గాను 226 మంది విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు. నలుగురు గైర్హాజరయ్యారు. 711 మంది విద్యార్థులకు గాను 705 విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారు. ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పట్టణంలో చోరి 20వేల నగదు అపహరణ



దమ్మపేట రూరల్ ,మార్చి 18 (ప్రభాతవార్త :) పట్టణం నడిబొడ్డున ఉన్న పాలకేంద్రం, జిరాక్స్ సెంటర్‌లో అర్ధరాత్రి షుమారుగా 2గంటల సమయంలో చోరి జరిగింది. 20 వేల నగదును దుండగులు ఎత్తుకెళ్ళారు. బాధితుడు కట్టం రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ఎస్‌బిఐ రోడ్ లోని తన జిరాక్స్ మరియు పాలకేంద్రంలో ఆదివారం రాత్రి షుమారుగా 2 గంటల సమయంలో తులుపుల గొళ్ళెం విరగ దీసి, సిసి కెమెరాలను ప్రక్కకు మరల్చి దొంగతనానికి పాల్పడ్డారని, ఈ ఘటనలో తాను కౌంటర్‌లో ఉంచుకున్న 20 వేల నగదును కోల్పోయానని వాపోయాడు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు. దొంగతనం జరిగిన తీరును పరిశీలిస్తే బాగా తెలిసిన వ్యక్తే ఈ ఘటనకు పాల్పడిఉండవచ్చుననే అనుమానం వ్యక్తం చేస్తున్నాడు. ఎందుకంటే చెక్క తలుపులకు గొళ్ళాలను మాత్రమే తప్పించి, లోనికి రాకముందే , ఎక్కడ తన ముఖం సిసి కెమేరాలలో చిక్కుతుందోనని ఊహించుకొని ముందుగానే సిసి కెమేరాలను ప్రక్కకు త్రిప్పి వేయడం, నేరుగా వచ్చి కౌంటర్ లాక్‌ను బలమైన ఇనుప వస్తువుతో క్రిందికి చేయడం చూస్తుంటే బాగా తెలిసిన వ్యక్తి పనే అయి ఉంటుందని భాదితుడు అనుమానం వ్యక్తం చేస్తున్నాడు.

# వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న గన్నవరం బంక్ సిబ్బంది

### సెల్‌ఫోన్ మాట్లాడుతూ పెట్రోల్ కొడుతున్న సిబ్బంది

వైరా,మార్చి18,(ప్రభాతవార్త): మండలంలోని గన్నవరం గ్రామంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలో ఉండే హెచ్‌పి పెట్రోల్ బంక్ సిబ్బంది, పెట్రోల్ వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. వాహనాల్లో పెట్రోల్ పోయించుకునేందుకు వస్తున్న ద్విచక్ర వాహనదారులను బంకు సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బైక్‌కు పెట్రోల్ కొట్టేందుకు



కనీసం మెట్లు కూడా దిగకుండా మీరు ఎక్కడకు వస్తే అక్కడకు వచ్చి పెట్రోలు కొట్టాలా అని కలకాండిగా చెబుతూ వినియోగదారుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా మీరు దూరంలో ఉంటే నేను అక్కడికి రావాలా ఫోన్‌పే, గూగుల్‌పే కొడితే రెండు మూడు సార్లు నేను రాలేనంటూ వినియోగదారులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని చెబుతున్నారు. దీంతో ఆ బంక్ వద్దకు రావాలంటేనే వాహనదారులు భయపడుతున్నారు. ఇప్పటికైనా బంక్ యాజమాన్యం స్పందించి సిబ్బంది పనితీరు సరిగా చూసుకోవాలని, లేనిపక్షంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## గుండెపోటుతో విద్యార్థి మృతి

కల్లూరు, మార్చి 18, ప్రభాతవార్త: కల్లూరు పట్టణానికి చెందిన నీలం సుమంత్ నాయుడు (20) బీటెక్ విద్యార్థి హైదరాబాద్‌లో రైలు ఎక్కి కల్లూరు వచ్చేందుకు రైల్వే స్టేషన్‌కు రాగా గుండెపోటుతో అక్కడికక్కడే మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. హైదరాబాద్‌లో టీకేఆర్ కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతున్న విద్యార్థి కల్లూరుకు తన తల్లిదండ్రులు ఇంటికి వస్తున్న సమయంలో రైల్వే సమయంలో గుండెపోటు రావడం వలన చనిపోయాడు. బంధువులు ఆసుపత్రికి తీసుకుపోయేలోగా మృతిచెందినట్లు వారు తెలిపారు. తల్లిదండ్రులు రమేష్, రమ్యలు లబోదిబోమంటూ రోదిస్తున్న తీరు అక్కడివారిని కలిచివేసింది.



# డీసీఎం, బైక్ ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు.. ఒకరు మృతి

కల్లూరు, మార్చి 18, ప్రభాతవార్త: కల్లూరులోని ఎస్ఎస్‌పి డిఈ కార్యాలయం ఎదురుగా సోమవారం డిసిఎం బైక్ వెనుక నుంచి ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా ఒకరు మృతిచెందారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. వేంసూరు మండలం బీరాపల్లిలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరై వస్తుండగా ఎన్ఎస్‌పిలోని డిఈ కార్యాలయం ఎదురుగా ఆగి ఉన్న డీసీఎం వ్యాన్‌ను వెనుక



నుంచి ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర







గాయాలయ్యాయి. వీరిలో ఒకరు కాశీ బాబు (18) అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ విషయమై కల్లూరు ఎస్సై షాకీర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల ఏకగ్రీవంగా ఎన్నిక

నిడమనూరు, మార్చి 18, ప్రభాతవార్త: నిడమనూరు మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా కంచి సుజాత, నిడమనూరు మండలం రాజన్నగూడెం గ్రామ పంచాయతీ సహాయ కార్యదర్శిగా కనకరాజు వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.




# పొదెం వీరయ్యకు శుభాకాంక్షలు తెలిపిన భద్రాచలం డివిజన్ యువకులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త ::

డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడంతో భద్రాచలం, దుమ్ముగూడెం గ్రామాలకు చెందిన కొందరు యువకులు హైద్రాబాద్‌లో సోమవారం పొదెం వీరయ్యను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో కష్టపడి పనిచేసిన పొదెం వీరయ్యకు కార్పొరేషన్ పదవి అప్పగించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల యువకులు యలమంచి చిన్ను, హరీష్, భద్రాచలంకు చెందిన సంతోష్, భార్గవ్, షణ్ముక్, తదితర యువకులు పాల్గొన్నారు.



-టీడీపీ అధ్యక్షుడి హర్షం

భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ పదవిని అప్పగించడంపై దుమ్ముగూడెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గిరిజన అభ్యుదయం, అటవీ హక్కుల పరిరక్షణను పొదెం వీరయ్య సమర్ధవంతంగా పరిపాలిస్తారని నమ్ముతున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొదటి రోజు సజావుగా సాగిన 10వ తరగతి పరీక్షలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



10వ తరగతి వార్షిక పరీక్షలు భద్రాచలం పట్టణంలో సోమవారం సజావుగా సాగాయి. మొదటి జరిగిన తెలుగు పరీక్షకు మొత్తం 4 కేంద్రాలకుగాను 1,134 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా .. 1,021 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. శ్రీనన్నపనేని మోహన్ జడ్పీ హై స్కూల్‌లో 260 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 256 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవ్వగా నలుగురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. అదేవిధంగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 260 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 259 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా ఒక విద్యార్థి గైర్హాజరు అయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 262 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 261 మంది విద్యార్థులు హాజరవ్వగా 1 విద్యార్థి గైర్హాజరు అయ్యారు. అదేవిధంగా సెయింట్ ఫాల్స్ లూథెరన్ పాఠశాలలో 239 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 237 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. పరీక్షలను సజావుగా జరిగేలా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎటువంటి మాస్ కాపియింగ్‌కు తావు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించారు. ఈ పరీక్ష కేంద్రాలను పలు స్క్వాడ్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద తాత్కాలిక విద్యశిభిరం, త్రాగునీరు సదుపాయం వంటి సౌకర్యాలను కల్పించారు.

## పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ మెరుపుదాడి

**-పట్టుబడిన వారిలో ఎస్‌బీ కానిస్టేబుల్**

సారపాక, ప్రభాతవార్త :

సారపాకలో పేకాట స్థావరాలపై ఆదివారం అర్ధరాత్రి టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ... సారపాకలోని కండెక్స్ కాలనీలో ఓ ఇంట్లో రాత్రి పేకాట ఆడుతున్న శిభిరంపై నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు రాజ్‌కుమార్, ప్రవీణ్‌బృందం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రూ.22వేల నగదు, ఐదు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. బూర్గంపహాడ్ పోలీసులు అదుపులోకి తీసుకున్న పేకాట రాయుళ్లో పాల్వంచ ఎస్‌బీకు చెందిన పోలీసు కానిస్టేబుల్ మోహన్‌రావు కూడా ఉన్నారని, ఇతని సొంత గ్రామం బూర్గంపహాడ్ మండలంలోని ఇరవెండి అని ఎస్సై సుమన్ తెలియజేశారు.

## నాటు సారా పట్టివేత

దుమ్ముగూడెం ప్రభాతవార్త ::

మండల పరిధిలోని ఆర్లగూడెం గ్రామసమీపంలో అక్రమంగా 60 లీటర్‌ల నాటుసారాను తరలిస్తుండగా దుమ్ముగూడెం పోలీసులు సోమవారం స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు. దుమ్ముగూడెం హెడ్‌కానిస్టేబుల్ రాజేంద్రకుమార్, తమ సిబ్బందితో ఆర్లగూడెం గ్రామశివారులో వాహన తనిఖీలు చేపట్టగా .. ఒక వ్యక్తి మోటార్ సైకిల్‌పై వస్తూ పోలీసులను చూసి కంగారు పడుతూ వెనక్కి తిప్పుకుని వెళ్తుండగా పోలీసులు అతనిని వెంబడించి పట్టుకున్నారు. దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామానికి చెందిన అజ్మీర రవిగా గుర్తించారు. అతని వద్ద 60 లీటర్‌ల నాటుసారాను స్వాధీన పరుచుకన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో తక్కువ ధరకు కొనుగోలు చేసి దుమ్ముగూడెం మండలంలోని గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్ముతున్నాడని పోలీసులు తెలిపారు. అతనితో పాటు మోటార్ సైకిల్‌ను, నాటుసారాను స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం ప్రారంభమయ్యాయి. మొత్తం 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 168 మంది విద్యార్థులకు 168 విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 155 మంది విద్యార్థులకు 154 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. టీఎస్ఆర్ఎస్ గురుకుల పాఠశాలలు 170 మంది విద్యార్థులు 169 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. ఉప్పుసాక ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 119 మంది విద్యార్థులకు 118 మంది విద్యార్థులు హాజరయ్యారు. 1 విద్యార్థి గైర్హాజరయ్యారు. ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు మౌళిక వసతులు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండడంతో పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. నలుగురు సూపరింటెండెంట్‌లు, నలుగురు డీవోలు, 36 మంది ఇన్విజిలేటర్‌లు ఆయా సెంటర్‌లలో సిట్టింగ్ స్క్వాడ్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పర్యవేక్షించారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించారు.

## అడవిలో హత్య...?

**-ఇద్దరిని హతమర్చినట్లు వదంతులు**

**-కలప స్మగ్లర్ల..? కొరియర్లు? అన్న అనుమానం...**

చర్ల ప్రభాతవార్త:



తెలంగాణ, ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దులోని భీమవరం పాడు.. మజ్జూరు కొత్తపల్లి అటవి ప్రాంతంలో ఇద్దరిని హత్యచేసినట్లు సోమవారం మధ్యాహ్నం వదంతలు వినిపించారు. హత్య జరిగినట్లు మీడియాకు సైతం తెలియడంతో పాత్రికేయులు సరిహద్దు లోని పూసుగుప్ప బీమారంపాడు మజ్జూరి కొత్తపల్లి అటవిప్రాంతంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయినా మృతదేహాల అనవాళ్లు కనిపించలేదు. కాగా ఛత్తీస్‌ఘఢన అటవిప్రాంతం నుండి యదేచ్ఛగా టేకు, కలప స్మగ్లింగ్ అవుతుంది. దీంతో కలప స్మగ్లర్లకు మావోయిస్టులు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. మరో వదంతి సైదం వినిపిస్తుంది. పోలీస్ ఇన్ఫార్మర్‌గా వ్యవహరిస్తున్న ఇరువురు వ్యక్తులను మావోయిస్టులు హత్య చేసారన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నారు. మజ్జూరు కొత్తపల్లి గ్రామ సమీపంలోని జామాయిల్ తోటలో మొండెంలఏని రెండు మృతదేహాలు ఉన్నాయన్న పుకార్లు వినిపించాయి. అటవి ప్రాంతానికి వెళ్లిన మీడియా బృందానికి మావోయిస్టులు రహదారికి అడ్డంగా చెట్లు నరికి పడేసిన దృష్యాలు కనిపించాయి. పూసుగుప్ప పూజారికాంకేర్ రహదారికి పొడవునా భారీ వృక్షాలను నరిహ రవాణా సౌఖర్యానికి ఆటంకం కలిగించారు. హత్య ఘటనపై పోలీసులు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనపై సిఐ రాజువర్మను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్ అందుబాటులో లేదు.

## ఆర్లగూడెంలో పోషణపక్వాడ కార్యక్రమం

దుమ్ముగూడెం ప్రభాతవార్త ::

దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆర్లగూడెం సెక్టార్‌లోని సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో నవ్యశ్రీ, దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ .. గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహార జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. సూపర్‌వైజర్‌లు ధనలక్ష్మి, పోషణ అభిమాన్ మౌనిక, లక్ష్మిదేవి, ఆర్లగూడెం సెక్టార్ పరిధిలోని పలువురు అంగన్‌వాడీ టీచర్‌లు, బాలింతలు, గర్భిణీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## పొదెం వీరయ్యకు పదవి ఇవ్వడంపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం

**-ములకపాడు వద్ద కేక్ కట్ చేసి**

**మిఠాయిలు పంచుకున్న కార్యకర్తలు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త ::

డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించడంతో దుమ్ముగూడెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. ములకపాడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భద్రాచలం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లంక శివకుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోడి చంటిబాబు ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచాను కాల్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి కార్పొరేషన్ చైర్మన్ పదవి అప్పగించడం శుభపరిణామం అని, నీతి నిజాయితీకి మారుపేరు అయిన కాంగ్రెస్‌లో పొదెం వీరయ్య సేవలను ఎంతో అవసరం అని, ఈ పదవి అప్పగించడానికి సహకరించిన ఉమ్మడి జిల్లా మంత్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఐదు గ్యారెంటీలు పూర్తిగా అమలు పరచడం, కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు మండల నూతన కురుమ సంఘం కార్యవర్గం సోమవారం స్థానిక బీరప్ప గుడి ఆవరణంలో ఆలేరు పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, పెరపు రాములు పర్యవేక్షణలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఆలేరు మండల నూతన అధ్యక్షులుగా బండ పర్వతాలు, ఉపాధ్యక్షులుగా బండి నాగయ్య, నంద మల్లేష్, బండ వర మల్లేష్, జెన్నే బిక్షపి, ప్రధాన కార్యదర్శి జుకంటి రమేష్, సహాయ కార్యదర్శి మైల శ్రీశైలం, పెరపు శ్రీశైలం, అచ్చిని బిక్షపతి, కోశాధికారులు బుగ్గ మహేందర్, కుళ్ళ రాంనర్సగయ్య, కరిగే మల్లేష్, మంత్రి రమేష్, కార్యవర్గ సభ్యులుగా బండి రమేష్, కడకంచి సోములు, మలుగస్థాయిలు, అయిల రాములు, గవ్వల పాండు, కడకంచి రాజు, బొడ్డు అయిలయ్య, మంగ సత్తయ్య, ముఖ్య సలహాదారులుగా జెల్లీ నర్సింహులు, పిక్క శ్రీనివాస్, మంగ నర్సింహులు, కుళ్ళ నర్సింహులు, ఎగ్గిడి మల్లయ్య, పత్తి వెంకటేష్, పోతారాజు బాలరామ్, ఇక్కిరి సహాదేవ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. అన్నా ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఆలేరు మండల కురుమ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, మండల కమిటీ సహకారంతో మండలంలో ఉన్న కురుమ సంఘం సమస్యలు పరిష్కారిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, ఆలేరు పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్, కుళ్ళ సిద్ధులు, శ్రీనివాస్, జెట్టా బాలనర్సయ్య, వస్పరి బాలయ్య, మంత్రి మహేష్, విద్యాసాగర్,బందెల విష్ణు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆర్థిక చేయూత



ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చిత్తర్ల అనిల్ గౌడ్ నానమ్మ చిత్తర్ల రామక్క అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి పార్థీవ దేహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ సహకారంతో మృతురాలి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహకారాన్ని అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, నాయకులు ఎద్దు వెంకన్న, రంగ శ్రీను, చెరుకు శ్రీను, ఎలగందుల మహేష్, మొలుగూరి రాజు, గుండెగానీ కిరణ్, బుడిద మహేష్, తొండల అనిల్, యాస సుభాష్, లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన గ్రామపంచాయతీ యూనియన్ సభ్యులు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయిని గ్రామపంచాయతీ యూనియన్ తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి కసరబోయిన శ్రీశైలం యాదవ్, కోశాధికారి తోటి కృష్ణ, ప్రచార కార్యదర్శి బూసి శేఖర్, కార్యవర్గ సభ్యులు పలుగుల ప్రశాంతి, ధనావత్ మల్లేష్, భువనేశ్వరి పాల్గొన్నారు.

## 'వార్త' కథనానికి స్పందన

## బీసీ గురుకుల పాఠశాలను సందర్శించిన ఆర్‌సీవో



మధిరరూరల్, మార్చి 18, ప్రభాతవార్త:

మధిర మండల పరిధిలోని కృష్ణాపురం వద్దగల మహాత్మాగాంధీ జ్యోతిరావ్‌పూలే బీసీ గురుకుల పాఠశాలను సోమవారం ఆర్‌సీవో అంజలి సందర్శించి పరిశీలించారు. సోమవారం 'వార్త' పత్రికలో ప్రచురితమైన సమస్యల వలయంలో ఎంజేబీజీ పాఠశాల అనే కథనానికి ఆర్‌సీవో స్పందించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా ఇన్‌చార్జ్ కోట లోకేష్, జిల్లా అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాసరావు ఆర్‌సీవోను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. ప్రస్తుతం పది పరీక్షలు జరుగుతున్న విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా రాయాలని సూచించారు. పది పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన మొదటి ముగ్గురికి టీజీపీఏ తరపున ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొట్టపింజర చిట్టిబాబు, దర్శి కిరణ్, కంభంపాటి రవికుమార్, కనకపూడి రాము, రవీంద్రకుమార్, కనకపూడి సుధాకర్, కనకపూడి సునీల్ పాల్గొన్నారు.

## మధిర మండల కోఆప్షన్ సభ్యుడిగా జాకీర్ హుస్సేన్

మధిరరూరల్, మార్చి 18, ప్రభాతవార్త:



మధిర మండలపరిషత్ కోఆప్షన్ సభ్యుడిగా నిధానపురం గ్రామానికి చెందిన షేక్.జాకీర్ హుస్సేన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో కోఆప్షన్ సభ్యుడిగా పనిచేసిన అహ్మదలి మృతిచెందడంతో సోమవారం ఎన్నిక నిర్వహించారు. కాంగ్రెస్‌కు చెందిన జాకీర్ హుస్సేన్ ఒక్కరే నామినేషన్ వేయడంతో కోఆప్షన్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అనంతరం తహసీల్దార్ వెంకటేశ్వరరావు హుస్సేన్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన డిగ్రీ కాలేజీ విద్యార్థులు



మధిరరూరల్, మార్చి 18, ప్రభాతవార్త:

మధిర మండల జానపద కళారూపాలు-జాతరలు అనే అంశంమీద ప్రాజెక్టును తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ ఎస్.ఇందిర పర్యవేక్షణలో మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు షేక్.షారుఖ్‌ఖాన్, బి.సతీష్, టి.శ్యామ్, డి.శ్రీను, ఆర్‌వీఎం. రాజు రూపొందించగా వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రీ తెలిపారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పోషకాహారం వల్లే తల్లిబిడ్డ క్షేమం

## గర్భిణులకు సీమంతం



చింతకాని, మార్చి 18, ప్రభాతవార్త

పోషకాహారం వల్ల తల్లిబిడ్డ క్షేమంగా ఉంటారని సిడిపిఓ కమల ప్రియ అన్నారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో పోషణ్ పక్వాడలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతం, పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సిడిపిఓ కమల ప్రియ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు పిల్లలు సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉండాలంటే తప్పని సరిగా పోషక విలువలతో కూడిన పదార్థాలను తీసుకోవాలన్నారు. అనంతరం పోషణ్ పక్వాడలో భాగంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తయారు చేసే విధానం తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషన్ సిడిపిఓ శివమ్మ, సూపర్‌వైజర్ పద్మావతి, రామకృష్ణాపురం అంగన్‌వాడీ టీచర్లు దామావతి, అనిత, విజయలక్ష్మి, సాకీర, ఉమ, నిర్మల, పుల్లమ్మ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి కార్పొరేషన్ చైర్మన్‌కు అభినందనలు



బోనకల్, మార్చి 18, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి ఫైనాన్స్‌కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నూతి శ్రీకాంత్ గౌడ్‌ను బోనకల్ మండల బిసి సెల్ కాంగ్రెస్ నాయకులు అభినందించి సత్కరించారు. బిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందుల పాపారావు తన సహచరులతో కలిసి తెలంగాణ గాంధీ భవన్‌లో శ్రీకాంత్ గౌడ్‌ని శాలువా, పూలబొకెలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర బిసి చైర్మన్ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర పార్టీ వారికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర బిసి సోదరులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తారని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల బిసి సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కందుల పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం

ఆలేరు ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి అన్నారు. సోమవారం ఆలేరులోని కమలమ్మ జనార్ధన్ గార్డెన్‌లో బీజేపీ పార్టీ నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు వివరించి కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నూతన కమిటీగా మండల ప్రధాన కార్యదర్శిగా అంకిరెడ్డి శ్రీనివాస్, మాస పేట రాజు గౌడ్, సూదగాని సురేష్, కంతి రవి, పరిదే కరుణాకర్, నేరెళ్ల రాజు, కార్యవర్గ సభ్యులుగా ఆయిల్ కృష్ణ గంధమల్ల రమా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## హీరో న్యూ ఎక్స్ట్రీమ్125 ఆర్ బైక్ ప్రారంభం



లక్ష్మీదేవిపల్లి, మార్చి 18 - (ప్రభాతవార్త): హీరో న్యూ ఎక్స్ట్రీమ్ 125 ఆర్ బైక్‌ను స్థానిక రాజ్యలక్ష్మీ హీరో షోరూంలో ఎక్స్ట్రీమ్ 125 ఆర్ లాంచింగ్ చేశారు. ఎస్‌బీఐ అకౌంట్స్ మేనేజర్ పరమేశ్వర్, అసిస్టెంట్ మేనేజర్ అరుణ్, రాజ్యలక్ష్మీ షోరూం డీలర్ అధినేత మచ్చా వెంకటేశ్వరరావు, లోక్ మెకానిక్ ప్రెసిడెంట్ రాంకుమార్, సంతోష్, కిషోర్‌లు పాల్గొన్నారు.

## 'నకిలీ' కలకలం...

### - నకిలీ నోట్ల ముఠాలపై నిఘా కరువు.?

కొత్తగూడెం క్రైం, మార్చి 18 - (ప్రభాతవార్త): 'నకిలీ... నకిలీ... నకిలీ...' ఏది చూసినా... ఎక్కడ చూసినా నకిలీ అనే మాట ఇప్పుడు కామన్ అయిపోయింది... అయితే ఇన్ని రోజులుగా ఒక వస్తువుకు డూప్‌గా మరో వస్తువును తయారు చేయడం... మార్కెట్‌లో ఆ వస్తువుకు డూప్‌గా మరో వస్తువును తయారు చేసి సేమ్ బ్రాండ్ వస్తువులని చెప్తూ అమాయక ప్రజలను మోసంచేయడం పరిపాటిగా మారింది. అయితే వస్తువులను నకిలీ చేసే వారు ఇప్పుడు




కరెన్సీ నోట్లను కూడా నకిలీ చేసేస్తున్నారు. ఇది ఎప్పటినుంచో జరుగుతున్నా కానీ అక్కడక్కడ నకిలీనోట్లు తారసపడుతున్నాయి. అయితే సంబంధిత అధికారులు యాక్షన్ తీసుకోలేకపోవడం వల్లనే ఇప్పుడు మరీ ఎక్కువగా చెలరేగి పోతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మూడు, నాలుగు పట్టణాలను కేంద్రాలుగా చేసుకొని గతంలో అనేక ముఠాలు నకిలీ నోట్లను తయారు చేయడం జరుగుతోంది. భద్రాద్రి జిల్లాలో ఎక్కువ భాగం ఏజెన్సీ కావడంతో పాటు మూడు రాష్ట్రాల సరిహద్దులను కలిగి ఉండటంతో నకిలీ నోట్ల ముఠాలకు ఈ జిల్లా అనుకూలంగా మారింది. గతంలో భద్రాచలం, కొత్తగూడెం, పాల్వంచకు చెందిన ఐదారు ముఠాలు కోట్లల్లో నకిలీ నోట్లు ముద్రించి మన జిల్లాను తీసుకొని ఉన్న ఒరిస్సా ఛత్తీస్‌గఢ్, ఆంధ్రా బోర్డర్లలోని ఏజెన్సీ గ్రామాలు సంతలటార్గెట్ చేసి పెద్ద ఎత్తున నకిలీ నోట్లను మార్పిడి చేయడం జరిగింది. సంవత్సరం క్రితం జిల్లాకు చెందిన నకిలీ నోట్లు తయారు ముఠాలు జిల్లాలోని కొన్ని చోట్లతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలలో భారీ ఎత్తున ఈ నకిలీ నోట్ల ముఠా గుట్టు రట్టైంది. కోట్ల రూపాయలు నకిలీ నోట్లు దొరికాయి.

ఈ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నకిలీ నోట్లు తయారు చేసిన ముఠాలు పక్క జిల్లా, పక్క రాష్ట్రాల్లో ఈ నకిలీ నోట్ల దందా చేయడంతో వీరిపై లోకల్‌గా పోలీసు నిఘా కరువైంది. అది అదునుగా చేసుకొని నకిలీ నోట్ల తయారీని ఈ రెండు సార్లు మన పోలీసుల చేతికి చిక్కి జైలుపాలైన ఎక్కువ సార్లు మాత్రం పక్క రాష్ట్రాల్లో పోలీసులకు చిక్కిన సందర్భాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నకిలీ నోట్ల ముంఠాలు చైన్‌లింక్‌గా ఈ జిల్లాలో మొదలైతే నాలుగు రాష్ట్రాలకు విస్తరించి ఉంటాయి. ఈ నకిలీ నోట్ల ముఠాలు వీరు నివసిస్తున్న ప్రాంతాల్లో ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా జీవిస్తు నకిలీ దందా మాత్రం వేరే ప్రాంతాలను ఎంచుకుంటున్నారు. భద్రాచలం ప్రాంతం కేంద్ర బిందువుగా ఈ దందా కొనసాగుతోంది. ఈ నకిలీ నోట్ల ముఠాలను అరికట్టాలంటే ఇది వరకు ఈ వ్యవహారంలో దొరికిన ముఠాలపై లోకల్ పోలీసులు నిరంతరం నిఘా వారి కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తే ఈ నకిలీ నోట్ల నుంచి ప్రజలను కాపాడుకోవచ్చు అని పలువురు చెప్పుకుంటున్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగ ఖాళీ నియామకాలను భర్తీ చేయాలి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 18 - (ప్రభాతవార్త): సింగరేణిలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగ ఖాళీ నియామకాలను భర్తీ చేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కోటా శివశంకర్ జీఎం పర్సనల్ బసవయ్యను కలిసి వినతి పత్రాన్ని అందించారు. సింగరేణి యాజమాన్యం గత నాలుగు రోజుల క్రితం ఇచ్చిన ఇంటరనల్, ఎక్స్‌టర్నల్ ఉద్యోగ నోటిఫికేషన్‌లో ఎక్స్‌టర్నల్ కింద చాలా ఉద్యోగాలకు అన్యాయం జరిగిందని, చాలా తక్కువ ఉద్యోగాలు కేటాయించారని, ఇంటర్నల్ వారికి ఎక్కువ ఖాళీలను కేటాయించడం సరికాదన్నారు. ఇది సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఉందన్నారు. 33 శాతం ఇంటర్నల్ వారితో, 66 శాతం ఎక్స్‌టర్నల్ వారితో నింపాలని అన్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం





చంద్రుగొండ, మార్చి 18 - (ప్రభాతవార్త): మండల కేంద్రమైన చంద్రుగొండలో సోమవారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. చంద్రుగొండ మండలంలోని పోకలగూడెం, రేపల్లెవాడ, మద్దుకూరు, చంద్రుగొండ, సెయింట్ జోసెఫ్, కస్తూర్బా గాంధీ విద్యాలయం, ఎర్రగుంట ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు 286 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో నలుగురు గైర్హాజరయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు హాజరయ్యారు. పోలీసులు 144 సెక్షన్ విధించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. సిట్టింగ్ స్క్వాడ్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఉమ్మడి జిల్లాల విద్యాశాఖ జేడీ మదన్‌మోహన్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అన్నారు. తహసీల్దార్ సంధ్యారాణి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

## పదవ తరగతి విద్యార్థి ఆందోళన

### - మానవత్వం చాటుకున్న ఎస్సై





చుంచుపల్లి, మార్చి 18 - (ప్రభాతవార్త): పదవ తరగతి పరీక్ష మొదటి రోజే... పదవ తరగతి విద్యార్థి దారి తప్పిన్డు... చంద్రుగొండ మండలం నుంచి కొత్తగూడెం పట్టణంలోని తాను రాసే పరీక్షా కేంద్రానికి చేరుకోకుండా... మండలంలోని బాబుక్యాంప్ జెబీఎస్ ప్రభుత్వ పాఠశాలకు చేరుకొని ఆందోళనకు గురవుతున్న సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆందోళన చెందుతున్న విద్యార్థికి



ధైర్యం చెప్పి తన దగ్గర ఉన్న హాల్‌టిక్కెట్‌ను పరిశీలించారు. ఐదు నిమిషాల సమయం ఉండటంతో మానవతా దృక్పదంతో కొత్తగూడెంలోని బూడిదగడ్డ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని పోలీస్ వాహనంలో తీసుకెళ్లి పరీక్షా కేంద్రంలో దింపి విద్యార్థికి ధైర్యం చెప్పి ఆల్‌ది బెస్టు అని విషెస్ చెప్పి పంపించారు. మానవత్వం చాటుకున్న చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్‌కుమార్‌కు విద్యార్థి తల్లిదండ్రులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## వీకే వర్క్‌షాప్‌లో పర్యటించిన ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు

కొత్తగూడెం, మార్చి 18 - (ప్రభాతవార్త): కార్మికులు రక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని ఏరియాసేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం



ఉదయం ఏరియా వీకే వర్క్‌షాప్‌ను ఆయన సందర్శించి కార్మికులు పనిచేస్తున్న సమయంలో ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా పనిచేయుట కోసం కార్మికులకు అవగాహన కల్పించారు. వృత్తిలో అనుక్షణం రక్షణ సూత్రాలు పాటించి ప్రమాదాల విషయంలో అప్రమత్తంగా ఉంటూ తమ భద్రత పట్ల పూర్తి అవగాహనతో ఉండాలని తోటి కార్మికుల రక్షణ పట్ల కూడా ప్రత్యేక దృష్టి పెట్టి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. రక్షణ విషయంలో కార్మికులకు అనేకసార్లు వివిధ ఏరియాల్లో రక్షణ కోసం క్షేత్రస్థాయిలో పలు సమావేశాలు కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్మికులను అప్రమత్తం చేస్తున్నప్పటికీ ఎప్పుడో ఒక దగ్గర ప్రమాదం జరుగుతూ కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. శనివారం మందమర్రి ఏరియాలో ప్రమాదం జరిగి ఒక కార్మికుడు దుర్మరణం చెందడం తమను బాధించిందని, దయచేసి ప్రతీ కార్మికుడు ఎట్టి పరిస్థితుల్లోనూ రక్షణ సూత్రాలు మరువకుండా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మధుకృష్ణ, ఇంజనీర్ బోడా శంకర్, డీవైఎస్ఈ ఉపేందర్‌బాబు, ఫోర్‌మెన్ మనోజ్, వర్క్‌షాప్ కార్మికులు, అప్రెంటీస్ ట్రైనీలు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాలను కలిసిన కాంగ్రెస్ నాయకులు



పాల్వంచ అర్బన్, మార్చి 18 - (ప్రభాతవార్త): కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరంకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు డీసీఎంఎస్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కొత్వాల శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో ఆయనను కలిసిన కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో సత్యరాజు, జంపాల సారంగపాణి, పెంటరెడ్డి శ్రీను, జెట్టి మోహన్, బుర్రా సత్యనారాయణ, ప్రమోద్, దండి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

నిడమనూరు, మార్చి 18, (ప్రభాతవార్త): పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయని ఎంఈవో బాలునాయక్ అన్నారు. టీఎస్ఎంఎస్ నిడమనూరు పాఠశాలలో 170 మంది విద్యార్థులకు గాను 169 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరయ్యారు. జడ్పీహెచ్ఎస్ నిడమనూరు పాఠశాలలో 191 మంది విద్యార్థులకు 191 మంది హాజరయ్యారు.

# కాటారం మండల మహిళకు మహిళా సాధికార అవార్డు

కాటారం, మార్చి 18, (ప్రభాతవార్త)
కాటారం మండలం రేగులగూడెం గ్రామానికి చెందిన పులి శారధ-సత్యనారాయణ దంపతుల కుమార్తె పులి రాధికకు హైదరాబాద్‌లో సేవ్ ద గర్ల్ చైల్డ్, ముందడుగు ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా సాధికారత(ఎంపవర్డ్ ఉమెన్ అవార్డు) 2024 ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పి పట్నాయక్, చంచల్‌గూడ జైలు సూపరిండెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్ చేతుల మీదుగా అందుకుంది. బీద కుటుంబం నుండి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోని ఎన్నో కష్టాలు అనుభవించి ప్రస్తుతం తెలంగాణ సాంస్కృతిక సారధిలో విధులు నిర్వహిస్తున్న రాధికను గతంలో తాను కరోనా సమయంలో చేసిన సేవలకు, ఇటీవల ఆడపిల్ల చైతన్యం గురించి పాడిన పాట వల్ల ఈ



అవార్డుకు ఎంపిక చేసినట్లు కార్యక్రమ నిర్వాహకులైన సేవ్ ది గర్ల్ చైల్డ్, ముందడుగు ఫౌండేషన్ సంస్థ తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాధికతో పాటు ప్రముఖ యూట్యూబ్ స్టార్, బిగ్‌బాస్ కంటెస్టెంట్ గంగవ్వ, ఇతర రంగాలలో సేవలందించిన ప్రముఖ మహిళలకు అవార్డును అందించారు. అవార్డును అందుకున్న రాధిక మాట్లాడుతూ..ఈ అవార్డును స్వీకరించిన తర్వాత తనపై బాధ్యత పెరిగిందని, ఆడపిల్లల చైతన్యం గురించి ఇంకా మంచి మంచి పాటు పాడుతానని తెలియజేసింది. రాధికను ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అలాగే రేగులగూడెం గ్రామ ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో సేవ్ ది గర్ల్ చైల్డ్ సంస్థ నిర్వాహకులు, చంచల్‌గూడ సూపరిండెంట్ శివకుమార్ గౌడ్, ప్రముఖ సంగీత దర్శకులు ఆర్‌పి పట్నాయక్, ముందడుగు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):
ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జనార్ధన్ కోరారు. సోమవారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్స్ ఎన్.శేఖర్, వి.శేఖర్, గోపాలమిత్ర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓపై దాడికి నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన



కాటారం, మార్చి 18, (ప్రభాతవార్త)
నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండలం ఎంపిడిఓపై జరిగిన దాడికి నిరసనగా సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మధ్యాహ్నం 1:30నిమిషాలకు మండల ప్రజా పరిషత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..దాడి చేసిన ఎంపిపిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుడదనే ఉద్దేశ్యంతో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు. నిరసన కార్యక్రమంలో యంపిడిఓ అద్దూరి బాబు, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

## నేడు మహాముత్తారంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

మహాముత్తారం, మార్చి 18, (ప్రభాతవార్త)
మహాముత్తారం మండలకేంద్రంలో నేడు విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కార వేదికను మహాముత్తారం సబ్‌స్టేషన్‌లో ఉదయం 10:30నిమిషాల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించడం జరుగుతుందని విద్యుత్ అధికారులు ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు. కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల, కొయ్యూర్ సెక్షన్‌లకు సంబంధించిన వారు సమస్యల పరంగా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కావున ఇట్టి అవకాశాన్ని విద్యుత్ సమస్యలు ఉన్నవారు పరిష్కరించుకోవాల్సిందిగా వారు కోరారు.

## కష్టపడ్డ కార్యకర్తను కాంగ్రెస్ మరిచిపోదు

**-ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు**

**-బొబ్బిలి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంబరాలు**

మల్హర్‌రావు, మార్చి 18, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన తాడిచర్ల హనుమాన్ సెంటర్లో కాంగ్రెస్ సంబరాలు ఆకాశాన్నంటాయి. భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డికి కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొబ్బిలి రాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేస్తూ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల ఎంపీపీ చింతలపల్లి మలహర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పదవిలో ఉన్నప్పుడు కాకుండా కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు న్యాయం జరుగుతుందని ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు మరోసారి నిరూపించారని తెలిపారు. ఈ మండల వాస్తవ్యుడైన అయిత ప్రకాష్ రెడ్డికి కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయించడం మండల నాయకులందరికి గర్వకారణమని పార్టీ కోసం పనిచేసే సాధారణ కార్యకర్త కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు కేసారం చంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, ఒన్న తిరుపతి రావు, మాజీ సర్పంచ్ రాజునాయక్, మాజీ ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు కుంట సదానందం, బండి స్వామి, సీనియర్ నాయకులు బానోతు కిషన్ నాయక్, లింగంపల్లి నర్సింగం, పుప్పాల రాజు, ఇందారపు ప్రభాకర్, ఇందారం రాజనర్సయ్య, రావుల ఆంజనేయులు, ముడుతనపల్లి మల్లికార్జున్, రేపాల రమేష్, పేడాకుల సమ్మయ్య పాల్గొన్నారు.

## కోటగుళ్లు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ

గణపురం, మార్చి 18, (ప్రభాతవార్త)



మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు గోశాల గోమాతలకు గణపురం మండలకేంద్రంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న కంచర్ల సతీష్ స్రవంతి దంపతులు వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. అనంతరం సతీష్ స్రవంతి దంపతులకు ఆలయ అర్చకులు నరేష్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన సతీష్ స్రవంతి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ట్రాన్స్ ఫార్మర్ వైర్లు తగిలి దుక్కిటెద్దు మృతి

కాళేశ్వరం, మార్చి 18, (ప్రభాతవార్త)
మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలోని మంచినీళ్ల రాజయ్యకు చెందిన దుక్కిటేద్దు చేనులో మేతకు వెళ్ళొస్తున్న క్రమంలో ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో కురిసిన తేలికపాటి జల్లులకు ట్రాన్స్ఫార్మర్ వైర్లు తగిలి దుక్కిటేద్దు మృతి చెందిన దుక్కిటేద్దు మృతి చెందింది మృతి చెందిన దుక్కిటేద్దు విలువ సుమారు 40000 ఉంటుందని రైతు మంచినీళ్ల రాజయ్య వాపోయారు రాజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబీకులు గ్రామస్తులు కోరారు.



## గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా పశు వైద్యాధికారిణి డాక్టర్ బి.శ్రీదేవి**

కాటారం, మార్చి 18, (ప్రభాతవార్త)



గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారిణీ డాక్టర్ బి.శ్రీదేవి అన్నారు. సోమవారం జిల్లా పశువైద్యాధికారిణీ కాటారం మండలం పర్యటించి గాలికుంటు నివారణ టీకాలపై అవగాహన, వాటియొక్క ఆవశ్యకతను రైతులకు వివరించారు. మండలంలోని గారేపల్లిలో 107పశువులకు, ఆదివారంపేటలో 69, దేవరాంపల్లిలో 55పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నెల రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచితంగా టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కే.అభిషేక్, డాక్టర్ జి.రాకేష్ శర్మ, వెటర్నరీ అసిస్టెంట్ రాజశేఖర్, గోపాలమిత్ర శ్రీనివాస్, నజీమా, రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి మైనింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి

**-గని మేనేజర్ కు వినతి పత్రం అందజేత**

గణపురం, మార్చి 18, (ప్రభాతవార్త)



మండలం లోని బస్వరాజపల్లి లోని సింగరేణి కేటీకే 8 ఇంక్లైన్ లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలని గని మేనేజర్ భాను ప్రసాద్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు..క్యాడర్ స్కీం ప్రమోషన్ పాలసీ, డిప్లమా నాన్ డిప్లమా అనే విభేదాలు లేకుండా అందరికి సమానంగా ప్రమోషన్ల ప్రక్రియ కల్పించాలని వారు తెలిపారు. అదేవిధంగా మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గని మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మైనింగ్ స్టాఫ్ నాయకులు సుదర్శన్, కృష్ణమూర్తి, సదయ్య, నరేందర్, రాజబాబు, శ్రీనివాస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాటారం, మార్చి 18, (ప్రభాతవార్త)
33కేవి కాటారం సబ్‌స్టేషన్ మరమత్తుల దృష్ట్యా కాటారం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు (1-ఫేస్, 3-ఫేస్)విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ కాటారం ఏఈఈ మేఘనాథ్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## ఎస్సైని కలిసిన ఆర్ఎంపి, పిఎంపి యూనియన్ నాయకులు

మహాముత్తారం, మార్చి 18, (ప్రభాతవార్త)
మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్‌ను సోమవారం ఆర్ఎంపి, పిఎంపి యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా ఎస్సైని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాసర్ల రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శంకరన్న, కార్యవర్గ సభ్యులు ముదురుకోళ్ల రవి, కల్వచర్ల సతీష్ తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 18 – ప్రభాతవార్త:

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం కొత్తగూడెం సింగరేణి హైస్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణను ఆకస్మికంగా సందర్శించి పరీక్ష రాసే విద్యార్థుల సరళిని పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను చీఫ్ సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీలు జరగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్విజిలేటర్లను ఆదేశించారు. విద్యార్థులకు కల్పించే మౌలిక సదుపాయాలు పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్‌ఫోన్లు



అనుమతించరాదని, పరీక్ష కేంద్రం సమీపంలో ఇటువంటి జిరాక్సు సెంటర్లు ఉండరాదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ప్రతిష్టంగా అమలు పర్చాలని సంబంధిత పోలీసు అధికారులను కలెక్టర్ సూచించారు. ప్రతీ ఒక్కరినీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఏ ఒక్కరు కూడా సెల్‌ఫోన్‌తో పరీక్షా కేంద్రంలోకి రాకూడదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలు పరిశీలించారు. కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్ పుల్లయ్య పాల్గొన్నారు.

# ఎన్నికల్లో నిఘా బృందాల పాత్ర చాలా కీలకమైనది

## జిల్లా ఎన్నికల అధికారి వి.పి.గౌతమ్

ఖమ్మం,మార్చి18, ప్రభాతవార్త:-

స్వేచ్ఛ,న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో నిఘా బృందాల పాత్ర కీలక్మని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎఫ్‌ఎస్టి,ఎస్ఎస్టి,ఎంసిసి బృందాలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో నిఘా బృందాలు సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. జిల్లాలో 15ఎస్ఎస్టీ,12ఎఫ్ఎస్టీ27ఎంసిసి బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన మొదటి 24గంటల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఆవరణల్లో,48గంటల్లో పబ్లిక్ స్థలాల్లో,72గంటల్లో ప్రైవేట్ స్థలాల్లో రాజకీయ నాయకుల, రాజకీయ పార్టీలకు సంబంధించి హోర్డింగ్, ఫ్లెక్సీ,ఫోటోలు తొలగించాలన్నారు.రాజకీయ నాయకులు విగ్రహాలకు ముసుగు వేయాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఉండాలని, ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని అన్నారు. జప్తుల సంఖ్య కాకుండా సమర్ధవంతంగా ఉండాలన్నారు.ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సమాచార సేకరణ,ప్రజల్లో సి-విజిల్ యాప్‌పై అవగాహన కలిగే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎస్ఎస్టిల పనితీరు క్రీయాశీలకంగా ఉండాలని, రిజల్ట్ ఓరియంటెడ్‌గా పనిచేయాలని అన్నారు.అన్ని రాజకీయ పక్షాలు, అభ్యర్దులకు సమాన అవకాశాలు కల్పించాలన్నారు.ఫస్ట్ కమ్ ఫస్ట్ పద్ధతిలో అనుమతులు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి కె.శ్రీరామ్ బృందాలకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వారి విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.సత్య ప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి,జెడ్పి సిఈవో వినోద్, సిపిఓ శ్రీనివాస్, కలెక్టర్ సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిఘా బృందాలు వచ్చేశాయ్..!!

## ఫ్లయింగ్ బృందాల వాహనాలు ప్రారంభం

## జిల్లా ఎన్నికల అధికారి వి.పి.గౌతమ్

ఖమ్మం,మార్చి18,ప్రభాతవార్త:-

స్వేచ్ఛ,న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో భాగంగా క్షేత్రస్థాయిలో నిఘా కొరకు ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ బృందాల వాహనాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ నూతన కలెక్టరేట్ వద్ద జెండా ఊపి సోమవారం పారంభించారు.ఇట్టి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఖమ్మం నియోజకవర్గంలో3,పాలేరు నియోజకవర్గంలో3, వైరా,సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లో రెండు చొప్పున విధులు నిర్వరి_స్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, సిపిఓ శ్రీనివాస్, ఖమ్మంఎంవిఐ వెంకటరమణ, అదనపు



పౌరసంబంధాల అధికారి వి.శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 18 – ప్రభాతవార్త:

భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపద్యంలో ఈ నెల 16వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం మద్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపద్యంలో ఎన్నికల షెడ్యూల్ నిబంధనలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల, ఎస్పీ రోహిత్‌రాజు ఐడీవోసీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఏప్రిల్ 18వ తేదీన నోటిఫికేసన్ విడుదల అవుతుందని కలెక్టర్ చెప్పారు. ఏప్రిల్ 18వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ల స్వీకరణ చివరి తేదీ ఏప్రిల్ 25, 26వ తేదీన స్క్రూట్నీ నిర్వహన నామినేషన్ల ఉపసంహారణకు చివరి తేదీ ఏప్రిల్ 29వ తేదీ వరకు ఉన్నందున మే 13వ తేదీన ఎన్నికలు నిర్వహించి జూన్ 4వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా పకడ్బందీగా అమలు చేసేందుకు 24 గంటలు పనిచేసే విధంగా 1950 నంబర్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. కంట్రోల్ రూమ్, సీ విజిల్ యాప్‌కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఎన్నికలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడంలో ప్రజలు సమస్యలను కంట్రోల్ రూమ్ కానీ, సీ విజిల్ యాప్‌కు కానీ తెలియజేయాలని చెప్పారు. క్వాలిటీ రెస్పాన్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలు 24 గంటల్లోగా, ప్రభుత్వ స్థలాల్లో ఉన్న రాజకీయ పార్టీల పోస్టర్లు, బ్యానర్లను గోడలపై రాతలను 48 గంటలలోగా తొలగించేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో 1095 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 9,84,629 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు 4,78,098 మంది, మహిళలు 5,06, 471 మంది, 60 మంది ట్రాన్స్‌జెండర్లు, ఎన్ఆర్ఐలు 53మంది, సర్వీసు ఓటర్లు 730 మంది, 85 సంవత్సరాలు పైబడిన వారు 6481 మంది, దివ్యాంగ ఓటర్లు 14,021 మంది ఉన్నట్లు చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్ చైర్లు లాంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలు చేసేందుకు గాను ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రూ.50 వేలు అంతకుమించి నగదు వెంట తీసుకెళ్లినప్పుడు సరైన పత్రాలు విధిగా చూపించాలని, లేనియెడల నగదు సీజ్ చేయబడుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, పినపాక ఏఆర్‌వో ప్రతీక్‌జైన్ పాల్గొన్నారు.

## నోడల్ అధికారులదే కీలకపాత్ర

రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ , ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ రోహిత్‌రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌లతో కలిసి సంబంధిత నోడల్ అధఙకారులతో సమీక్షించారు. జిల్లాలో నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా వగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంట్ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని కోరారు. అన్ని విషయాలపై నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని శిక్షణ నోడల్ అధికారిని ఆదేశించారు. మొదటి ర్యాండమైజేషన్ తర్వాత పీవో, ఏపీవోలకు సైతం శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎన్నికల మెటీరియల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిని ఆదేశించారు. ట్రాన్స్‌పోర్టులో భాగంగా అవసరమైన వాహనాల ఏర్పాటు, అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులలో సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో డీఈవో వెంకటేశ్వరచారీ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఆలీం, డీపీవో బాబురావు, ఎంవీఐ జైపాల్‌రెడ్డి, డీఐవో సుశీల్‌కుమార్, జెడ్పీ సీఈవో ప్రసూనరాణి, జిల్లా కో ఆపరేటీవ్ సయ్యద్ ఖుర్షీద్, ఎస్‌డీసీ కాటన్‌పల్లి సుమ, డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

## - 73 పరీక్షా కేంద్రాల్లో 12,286 మంది హాజరు

## - పరీక్షా కేంద్రాలను సందర్శించిన డీఈవో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 18 – ప్రభాతవార్త:



జిల్లాలో పదవ తరగతి పబ్లికన పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 12,341 మందికి గాను 12,286 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరయ్యారు. 55 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రెండు కేంద్రాలను, జిల్లా పరిశీలకుడు మదన్ మోహన్ ఒక కేంద్రాన్ని , డీఈవో 6 సెంటర్లను, ఫ్లైయింగ్ స్క్వాడ్ 28 సెంటర్లను సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. ప్రైవేట్ విద్యార్థులు 74 మందికి గాను 58 మంది విద్యార్థులు హాజరయ్యారు. 16 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, మార్చి 18 – ప్రభాతవార్త:



సోమవారం నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రోహత్‌రాజు జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ హైస్కూల్, సింగరేణి హైస్కూల్‌లో బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షలు ముగిసే వరకు కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లను తప్ప ఇతరులను అనుమతించకూడదని ఆదేశించారు.

# ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి

**ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి వి.పి.గౌతమ్**



ఖమ్మం,మార్చి18, ప్రభాతవార్త:- అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్.వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్ నూతన కలెక్టరేట్‌లోని అన్నిశాఖల కార్యాలయాల సందర్శన చేసి,రాజకీయ నేతల, రాజకీయ పార్టీలకు సంబంధించి క్యాలెండర్లు,పోస్టర్లు, ఫోటోలు తొలగించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ఈనెల 16న విడుదల చేసిందని షెడ్యూల్ విడుదలైన తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని అన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, భవనాల్లో 24గంటల్లో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద 48గంటల్లో ప్రైవేట్ స్థలాల్లో 72గంటల్లో రాజకీయ నేతలు,రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, ఫోటోలు తొలగించాలని, విగ్రహాలకు ముసుగు వేయాలని తెలిపారు.ఎన్నికల సంఘం అదేశాలు,నియమ నిబంధనలు అధికారులు సిబ్బంది తప్పక పాటించాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# కేంద్ర బలగాలతో విస్తృత బందోబస్తు

**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు**

**ప్రతి వాహనం క్షుణ్ణంగా పరిశీలన**

**పరిమితికి మించి నగదు ఉండరాదు**

**జిల్లా కమీషనర్ సునీల్ దత్**





క్రైం ఖమ్మం, మార్చి18, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా సరిహద్దులో పటిష్టమైన చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ తెలిపారు. సోమవారం ఆయన జిల్లాలో విస్తృతంగా పర్యటించి తనిఖీలు పరిశీలనలు ముమ్మరం చేశారు. కేంద్ర బలగాలతో విస్తృత బందోబస్తు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ముదిగొండ మండలం వల్లబి చెక్‌పోస్టను పోలీస్ కమీషనర్ సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలోకి ప్రవేశించే మార్గాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని,నగరం నుంచి వెళ్తున్న వాహనాలను తనిఖీ చేస్తున్నారని తెలిపారు.నిబంధనలకు విరుద్దంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు .నగలు ఇతరత్రా సొత్తును సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు.ఎన్నికల నిబంధనల మేరకు రూ.50వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని,పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. జిల్లాలో 12 ఎఫ్‌ఎస్టి, 15ఎస్ఎస్టి,2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్‌పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని,24/7 గట్టి నిఘా ఉంచామని తెలిపారు.తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రజలు ఎన్నికల పోలింగ్ నాటి నుంచి కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు సహకరించాలని దీనికి అన్ని రాజకీయ పార్టీలతో ముందస్తుగా సమావేశం నిర్వహించి సమన్వయంతో పోలింగ్ సూచనలు పరిగణలోకి తీసుకునే విధంగా ఆహ్వానం కల్పిస్తామని స్పష్టం చేశారు.

## బార్ ఎన్నికల నామినేషన్లు ప్రక్రియ ప్రారంభం

ఖమ్మం లీగల్, మార్చి18, ప్రభాతవార్త:- 2024-25 సంవత్సరానికి జరుగుతున్న జిల్లా బార్ ఆసోసియేషన్ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది.మొదటి రోజున అద్యక్ష పదవికి 2నామినేషన్లు, వైస్ ప్రెసిడెంట్ జాయింట్ సెక్రటరీ, కోశాధికారి పోస్టులకి ఒక్కొక్క నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. అధ్యక్షుడు పోస్ట్ చిలుకూరి స్వర్ణకుమారి, నెరెళ్ల శ్రీనివా సరావు, ఉపాధ్యక్ష పదవికి కె.ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ పోస్ట్‌కి కాండే వెంకటేశ్వరరావు, కోశాధి కారి పద వికి ఇజ్జగాని శ్రీనివాసరావులు నామినేషన్ దాఖలు చే శారని బార్ ఎన్నికల అధికారి మారగాని శ్రీనివాసరావు తెలిపారు.

## అంగన్‌వాడి కేంద్రాల్లో ఒంటిపూట బడులు

రఘునాథపాలెం,మార్చి18,ప్రభాతవార్త రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా సోమవారం ఉదయం అంగన్‌వాడి కేంద్రాల్లో ఒంటిపూట బడులు శ్రీకారం చుట్టారు. సమీకృత శిశు అభివృద్ధి ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అంగన్‌వాడి కేంద్రాలు పనిచేసే విధంగా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఉష్ణోగతల దృష్ట్యా ఒంటిపూట బడుల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎక్కడా కూడా బాధ్యతారాహిత్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మతోన్మాద బిజేపి ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

**పిడిఎస్‌యు, పివైఎల్ భగత్‌సింగ్ 93వ వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ**



కార్పొరేషన్, మార్చి18, ప్రభాతవార్త: నరేంద్రమోడీ ప్రభుత్వం విద్యార్ధి యువజన వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మత విద్వేషాలు రెచ్చగొడు తూ చేస్తున్న ప్రజా వ్యతిరేకపాలనకు చరమగీతం పాడాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.ఆజాద్, పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌వి.రాకేష్‌లు పిలుపునిచ్చారు.నగరంలోని స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పరిపాలించిన బిజేపి ప్రభుత్వం నేడు మరోకసారి అవకాశం ఇవ్వమని మోడీ అడుగుతున్న నేపథ్యంలో వారు యువతకు విద్యార్ధికి ఇచ్చిన హామీలు అమల్లో వివరిస్తూ ఓట్లు అభ్యర్ి ంచాలన్నారు. తెలంగాణ ఆంధ్ర విభజన హామీల అమలులో భాగంగా ఐఐఎం,ఐఐటిలను, కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఎంతవరకు అమలు చేశారో యువతకు వివరించాలన్నారు. విదేశాల్లో దాగివున్న నల్లదనాన్ని దేశానికి తీసుకువచ్చి ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు వేస్తామన్న హామీ ఎంత మందికి వేశారో చెప్పాలన్నారు.ఏమి చెప్పకుండా విద్యారంగాన్ని విధ్వంసం చేయడం కోసం నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విద్యా కాషాయికరణ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు.మతోన్మాద బిజేపి ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం మార్చ్23న 93వ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా విద్యార్ధి, యువతను చైతన్యవంత చేసే దిశగా సభలు సమావేశాలు నిర్వహించాని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అద్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, వి.వెంకటేష్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు భారత్, సురేష్, పిడిఎస్‌యు, పివైఎల్ జిల్లా నాయకులు వెంకటేష్, సతీష్, కరుణ్, పృద్వి,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



## నగరంలో వాహనాల నియంత్రణకు చర్యలు

**ట్రాఫిక్ సిఐ మోహన్‌బాబు**

క్రైం ఖమ్మం, మార్చి18, ప్రభాతవార్త: నగరంలో వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని ఈ మేరకు నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ శ్రీకారం చుట్టామని ట్రాఫిక్ సిఐ మోహన్‌బాబు అన్నారు.సోమవారం నగరంలోని వివిధ కూడలి సెంటర్లలో వాహనాలు తనిఖీలు ముమ్మరం చేశారు.పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు అతిక్రమించి నడుపుతున్న వాహనాలపై కోరఢా ఝులిపించారు.నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నిరోధానికి బాధితులు తక్షణమే గుర్తించడానికి లైసెన్సు లేకుండా రోడ్లపై వాహనాలు కట్టడికి నిఘా పెట్టామన్నారు.ప్రధానంగా నెంబర్ ప్లేట్ నెంబర్ సక్రమంగా లేకుండా వాహనాలపై నెంబర్లు కనబడకుండా తుడిచివేయటం లాంటి గుర్తించడానికి ట్రాఫిక్ పోలీసులు చర్యలకు ఉపక్రమించారు.ఈ సందర్భంగా 50వాహనాలను గుర్తించి సీజ్ చేసి జరిమానా విధించిన అనంతరం వాహన యజమానులతో నెంబర్లు సవరించుకోవాలని కౌన్సిలింగ్ ఇచ్చారు.హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం పరిమితికి మించి నడుపుతున్న వాటిని కూడా గుర్తించి జరిమానాలు విధించారు.మోటరు వెహికల్ నిబంధనలు ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లెసెన్స్ వాహనాలకు సంబంధించి పత్రాలతో పాటు నెంబర్ ప్లేట్ తనిఖీల సమయాల్లో ఖచ్చితంగా ట్రాఫిక్ పోలీసులు చూపాలని లేని యేడల వివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవి వెంకన్న, సాగర్ పాల్గొనా న్నరు.

## ఆలోచింపచేసిన స్వప్నం రాల్చిన అమృతం నాటిక

ఖమ్మంకల్చరల్,మార్చి18, ప్రభాతవార్త:-



ఖమ్మం భక్త రామదాస్ కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి నెలనెల వెన్నెల కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన స్వప్నం రాల్చిన అమృతం నాటిక ప్రేక్షకులను ఆలోచింపచేసింది.చైతన్య కళాభారతి కరీంనగర్ వారు ప్రదర్శించిన ఈ నాటికలో భార్యభర్తల బంధానికి అనుబంధానికి విలువనిచ్చే మునుషులం కాకుల్లో ఉన్న కనీస జ్ఞానం మనలో లేకపోతే ఎలా అని తెలియజెప్పేది స్వప్నం రాల్చిన అమృతం నాటిక ఇందులోని పాత్రదారులు తమ పాత్రులకు జీవంపోసి ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు.ఇందులోని పాత్రలు కృష్ణ ప్రసాద్,స్వప్న,సుగుణ వాస్తవ్ పోషించారు.దర్శకత్వం రమేష్ మంచాల వహించారు.నాటికకు ముందు కుమారి మీనా నృత్యాలయం విద్యార్థులను ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది.సభకు మోటమర్రి జగన్మోహన్‌రావు అధ్యక్షత వహించగా కార్యదర్శి ఎస్ఎస్‌కుమార్, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి మెంతులు, శ్రీశైలం విశిష్ట అతిధి మిత్ర గ్రూప్ చైర్మన్ కురవెల్ల ప్రవీణ్ రాజేంద్రకుమార్, బాబు,నాగపత్తిని రవి తదితరులు పాల్గొన్నారు.




మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

## వలస ఆదివాసీలకు దుస్తుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో డీసీ ఎలక్ట్రికల్ సెక్షన్‌లో పని చేస్తున్న డి.వెంకటేశ్వర్లు మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని రాయన్నపేట వలస ఆదివాసీ గ్రామంలో సోమవారం దుస్తులు పంపిణీ చేసి ఆహార ప్యాకెట్లు అందజేశారు. తన దాసరి లక్ష్మయ్య జ్ఞాపకార్ధం నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేసి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీకా శంకర్, పి.మంగయ్య, ఆంగోతు మంగీలాల్, బీమయ్య, కుంజా రమేష్, కుమార్, శంకర్, శివ, సురేష్, దేవేందర్, శ్రీను, లక్ష్మీ, చుక్కమ్మ పాల్గొన్నారు.

## శ్రీనీలకంఠేశ్వరుని ఆదాయం రూ.3,07,504లు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 :*



మణుగూరు శ్రీనీలకంఠేశ్వరుని ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు సమర్పించిన కానులతోపాటు ఇతర ఆదాయం మొత్తం రూ.3,07,504 లు వచ్చినట్లు ఆలయ ఈవో జి.సుదర్శన్ తెలిపారు. సోమవారం ఆలయం ఆవరణలో హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీ లెక్కింపు ద్వారా రూ.1,29,945, దర్శనం టికెట్ల ద్వారా రూ.1,21,650, కొబ్బరి కాయల వేలం ద్వారా రూ.21,500, కళ్యాణ కట్నాలు ద్వారా రూ.11,945, షాపుల ద్వారా రూ.18000, కళ్యాణ టికెట్లు ద్వారా రూ.4,464 మొత్తం రూ.3,07,504 లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ పోరిక బేల్‌సింగ్, అర్చకులు రామచంద్రమూర్తి, ఆలయ వ్యవస్థాపకులు మల్లీడి లాలయ్య, గ్రామస్తులు కూచిపూడి బాబు, పర్సా సత్యనారాయణ, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండల ంలోని రాజీవ్‌గాంధీ నగర్‌లో గల ఎంజేపీటీబీసీ బాలుర వసతి గృహం నందు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు అందజేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, వైద్య సిబ్బంది రవి, భవానీ తదితరులు పాల్గొన్నారు.

## 30 వరకు స్కిల్ డవలప్‌మెంట్ శిక్షణకు ధరఖాస్తులు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 :*



ఈ నెల 30 వరకు సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే స్కిల్ డవలప్‌మెంట్ ఉచిత శిక్షణ కొరకు ధరఖాస్తులు చేసుకోవచ్చుని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ప్రాంతానికి చెందిన సింగరేణి కుటుంబాలు, మాజీ సింగరేణి ఉద్యోగులు, సింగరేణి ప్రాజెక్టు ప్రభావిత పునరావాస పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ డవలప్‌మెంట్ కోర్సులపై ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. స్కిల్ డవలప్‌మెంట్ ఉచిత శిక్షణ గడువు ఈ నెల 30 వరకు పొడగించడం జరిగిందని ఆసక్తి గల వారు అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

**-849 మంది విద్యార్థులకు గాను 848 మంది హాజరు**

**-ఒక్క విద్యార్థి గైర్హాజరు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18:*



మణుగూరు మండల కేంద్రంలో సోమవారం పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 849 మంది విద్యార్థులు ఉండగా 848 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ఒక్క విద్యార్థి గైర్హాజరు అయ్యారు. మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డితోపాటు మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో సీఐ ఎస్.సతీష్‌కుమార్, ఎస్సై రాజేష్ పరీక్ష కేంద్రాలు సందర్శించి విద్యార్థులకు కల్పించిన ఏర్పాట్లు పరిశీలించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది.

## 20న అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 18 :*

ఈ నెల 20న పినపాక నియోజకవర్గం(ఎస్టీ) అన్ని మండలాల గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సాయంత్రం 4 గంటలకు మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మణుగూరు తహసీల్దార్, సహాయ ఓటరు నమోదు అధికారి వి.రాఘవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పినపాక-110 ఓటరు నమోదు అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ హాజరవుతారని అన్నారు. పినపాక నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

## మొదటిరోజు పదిపరీక్షలకు ఇద్దరు విద్యార్దులు గైర్హాజరు

*అశ్వాపురం,మార్చి18,ప్రభాతవార్త.*



పదవతరగతి వార్షిక పరీక్షల మొదటిరోజు మల్లెలమడుగు జిల్లా పరిషత్ పాఠశాల కేంద్రంలో ఇద్దరు విద్యార్దులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాశాఖాదికారి వీరస్వామి తెలిపారు.మండల వ్యాప్తంగా 215మంది పదవతరగతి విద్యార్దులు పరీక్షలు రాసేందుకు అశ్వాపురం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రెండుచోట్ల పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.అశ్వాపురంలో 105మంది మల్లెలమడుగులో 110మంది విద్యార్దులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశారు.పరీక్షాకేంద్రాలలో పోలీసు బందోబస్తు మెడికల్ క్యాంపు ఏర్పాటుచేశారు.

## సైనిక్ స్కూల్‌లో సీటు సాధించిన రవీంద్ర పాఠశాల విద్యార్ధిని

*అశ్వాపురం,మార్చి18,ప్రభాతవార్త.*



మండలకేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ పాఠశాలలో 5వ తరగతి చదివే సోడె తన్విక జాతీయ స్థాయి సైనిక్ పాఠశాలలో సీటు సాధించి పలువురు విద్యార్దులకు ఆదర్శంగా నిలిచింది.గొల్లగూడెం పంచాయతీలోని సర్వాయిపాడు బంజర గ్రామానికిచెందిన విద్యార్దిని హైదరాబాద్‌లో జనవరి 28న జరిగిన రాతపరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఆంధ్రప్రదేశ్‌లోని కలికిరి సైనిక పాఠశాలలో సీటు సాధించింది.తమ పాఠశాల విద్యార్దిని సైనిక పాఠశాలలో సీటు సాధించడంపట్ల ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్ధినికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దిని సీటు సాధించడానికి కృషిచేసిన పాఠశాల అధ్యాపకులను అభినందించారు.

## ప్రశాతంగా పది పరీక్షలు

**నూరు శాతం హజరైన విద్యార్ధలు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో సోమవారం నిర్వహించిన పదవతరగతి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.88మంది విద్యార్దులు పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకోగా 88 మంది విద్యార్దులు పరీక్షకు హాజరయ్యారు. మొదటి రోజు జరిగిన పరీక్షకు నూరు వాతం విద్యారులు హాజరైనట్లు పరీక్ష కేంద్రం నిర్వాహణ అధికారులు తెలిపారు..

## ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాల్సిందే

**తహసీల్దార్ తోట సూర్యనారాయణ**

*పినపాక, మార్చి 18, ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నిబంధనలను ప్రకటించింది. అందులో భాగంగా ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని స్థానిక తహసీల్దార్ తోట సూర్యనారాయణ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలో భాగంగా ప్రతి ఒక్కరూ ఆర్థిక అవసరాల కోసం తరలిస్తున్న నగదుకు సంబంధించి పూర్తి ఆధారాలతో కూడిన పత్రాలను అధికారులకు చూపించాల్సిన బాధ్యత ఉంటుందని, తెలిపారు. సరైన ఆధారాలు లేకుండా తరలించే వ్యక్తుల నగదును సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పలు శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా ప్రధాన రహదారిపై ప్రయాణిస్తున్న వాహనాలను ఆపి పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించి పూర్తి ఆధారాలు పరిశీలించిన తర్వాతనే వాహనాలకు అనుమతి ఇవ్వాల్సిందిగా తనిఖీ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్‌రావు, హెడ్ కానిస్టేబుల్ దిలీప్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంబర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సన్మానం



**జనగామ రూరల్, మార్చి18 ప్రభాతవార్త :**
జనగామ మండలం పెంబర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ, యువజన శాఖ ఆధ్వర్యంలో మండల కమిటీలో ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సంకటి యాదగిరి, ఈసీ మెంబర్‌గా ఎన్నికైన అంబాల సంపత్‌గౌడ్ లను ఈసందర్భంగా వారు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు గోదల వంశీధర్‌రెడ్డి, గొలుసుల దుర్గేష్, పీఎసీఎస్ చైర్మన్, గ్రామశాఖ అధ్యక్షులు బండ్రు సిద్దులు, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు ఆత్మకూరు భానుచందర్,స్వామి, రామచంద్రం, దుర్గాచలం, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియచేశారు.

## ప్రారంభమైన టెన్త్ పరీక్షలు.. మొదటిరోజు ఒకరు గైర్హాజరు



**బచ్చన్నపేట, మార్చి18 ప్రభాతవార్త :**
మండలంలోని మూడు కేంద్రాల్లో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. బచ్చన్నపేట ఆదర్శ పాఠశాలలో 180మందికి 180మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు. అదేవిధంగా కొన్నె ఉన్నత పాఠశాలలో 98మంది విద్యార్థులకు 97మంది విద్యార్థులు హాజరు కాగా, ఒకరు గైర్హాజరైనట్లు ఎలిపారు. బచ్చన్నపేట ఉన్నత పాఠశాలలో 140మందికి 140మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం మూడుకేంద్రాల్లో 418మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా వసతులు కల్పించారు.

## మండల పెయింటర్ నూతన అధ్యక్షుడిగా భాస్కర్

**పాలకుర్తి, మార్చి18 ప్రభాతవార్త :**



పాలకుర్తి మండలకేంద్రంలో మండల పెయింటర్ కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా గాదెపాక భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా గాదెపాక సోమన్న, మండల ఉపాధ్యక్షులుగా బండిపల్లి రవి, గౌరవ అధ్యక్షులుగా మహేందర్, ప్రచార కార్యదర్శిగా పాలడుగు ప్రశాంత్, కోశాధికారిగా గ్యార సురేష్, సీనియర్ నాయకులు అజయ్, తూటి పరుశరాములు, ఇరుగు అశోక్, గాదెపాక మల్లేశ్, ఎడవల్లి కుమార్, పాలకుర్తి మండల పెయింటర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా పాడ్స్ పంపిణీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం వద్ద 175 మంది పదవ తరగతి విద్యార్థులకు, రాంపూర్ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రం వద్ద 195 మంది పదవ తరగతి విద్యార్థులకు గట్టు నిఖిల్ ఫౌండేషన్ ఆధ్వరనంయలో విద్యార్థులకు పరీక్షా పాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గట్టు ఫౌండేషన్ చైర్మన్ గట్టు తేజస్వి నిఖిల్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు పరీక్ష పాడ్స్‌ను సద్వినియోగం చేసుకొని ఎక్కువ మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండలానికి, తల్లిదంరడులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

## మా దేవుని భూమిని మాకు ఇప్పించండి



***గుండాల, మార్చి 18 ప్రభాతవార్త :***
నాయకుపోడు కులదైవం లక్ష్మీదేవర, రాయి పాపయ్య భూమిని ఆక్రమించుకుని అన్యాక్రాంతం చేసిన మా భూమిని మాకు ఇప్పించగలని నాయకపోడు కులస్థులు తసీల్దార్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేసారు. మండల కేంద్రంలోగల మా తాతముత్తాతల పూర్వికులు కూడా లక్ష్మీదేవర , రాయి పాపయ్య పండగను జరుపుకొనేవారం, క్రమక్రమంగా మాకంటే పెద్దవారు చనిపోవడంతో పండగను కొన్ని సంవత్సరాలుగా జరపడంలేదు ఇది ఇలా ఉండగా సుమారు 8 గుంటలు భూమి ఉండేదని మా కుల పెద్దలు చెప్పడం జరిగింది అట్టి భూమినిసర్వే చేయించి మా కులదైవం లక్ష్మీదేవర, రాయి పాపయ్య దేవుని భూమిని ఇప్పించగలరని వేడుకున్నారు.. ఈ కార్యక్రమంలో చేబోతు రంజిత్‌కుమార్, గోవింద నర్సింహారావు, రవి, రాజు, బుజ్జిబాబు, దేవేందర్, కుమార్, రాజబాబు, రమేశ్, గిరిబాబు, శోభన్‌బాబు, సమ్మయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గేట్ పరీక్షల్లో సాయి స్ఫూర్తి విద్యార్థిని అఖిల రోహిత ప్రతిభ

***సత్తుపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:***



అఖిలభారత స్థాయిలో నిర్వహించిన (గేట్ 2024 ) గ్యాడ్యుయేట్ అప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో సత్తుపల్లి మండలం బి. గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థిని ఏపూరి అఖిల రోహిత అత్యుత్తమ ప్రతిభ సాధించి కళాశాల పేరు నిలబెట్టింది. కళాశాల ప్రిన్సిపల్ డా. ఊటుకూరి శేషారత్నకుమారి తెలిపిన వివరాల ప్రకారం ... జాతీయ స్థాయిలో ఈ ఏడాది ఫిబ్రవరి 3వ తేదీన ఖమ్మం స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళకాశాలలో నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్షలో అఖిల రోహిత పరీక్ష రాయడం జరిగింది. ఈ పరీక్ష ఫలితాల్లో డేటా సైన్స్ మరియు అర్టిఫిషల్ ఇంటిలిజెన్సీ విభాగం నందు 4860 వ ర్యాంకు సాధించి ఆల్ ఇండియా లెవల్‌లో సాధించిందని, గేట్ 2024లో స్కోర్ 395 రావడం చాలా అరుదైన విషయమని ప్రిన్సిపల్ శేషరత్నకుమారి అన్నారు. గేట్ పరీక్ష రాసిన ప్రతి అభ్యర్థికి పరీక్షలో అతని ప్రదర్శన బట్టి దేశ వ్యాప్త శ్రేణి ఇవ్వబడుతుంది. ఆ శ్రేణిని బట్టి కళాశాలలో ప్రవేశం ఇవ్వనున్నారు. గేట్ పరీక్షల్లో అర్హత సాధిచిన పిదప ఇంజనీరింగ్, టెక్నాలజీ, అర్కిటెక్చర్‌లలో పోస్టు గ్రాడ్యుయేషన్, డాక్టరేట్ చేయడానికి సంబంధిత శాస్త్రాలో డాక్టరేట్ చేయడానికి అర్హత పొందుతారని ప్రిన్సిపల్ తెలిపారు. వీరి చదువుకు అనంతరం ప్రభుత్వం నుండి ఉపకార వేతనం లభిస్తుంది. గేట్‌లో అత్యుత్తమ శ్రేణి పొందిన వారికి ప్రభుత్వ రంగ సంస్థలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ హెవి ఎలక్ట్రికల్ లిమిటెడ్,, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఈ గేట్ పరీక్ష ద్వారా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు సిఎస్ఎం విభాగాధిపతి అడబాల శ్రీనివాసరావు వి వరించారు. గేట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అఖిల రోహితకు ప్రముఖ పారిశ్రామిక వేత్త , హెటిరో డ్రగ్ అధినేత, పార్లమెంట్ సభ్యులు,సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా. బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, వర్చువల్‌గా మాట్లాడి విద్యార్థినికి మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభిందనలు తెలియజేశారు. గేట్‌లో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థినికి కళాశాల చీఫ్ కౌన్సిలర్ జేవి జవహర్ , కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి,అన్ని ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల విభాగాధిపతులు తోటి విద్యార్థులు రోహితకు అభినందనలు తెలిపారు.

## అంగన్వాడీ పోషణ మాసం

***తరిగొప్పుల, మార్చి18 ప్రభాతవార్త :***
మండలకేంద్రంలోని భోజ్యతండా, రూప్లాతండాల్లో అంగన్వాడీ పోషణ మాసం సోమవారం నిర్వహించారు.కార్యదర్శి రత్నం గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పిస్తూ పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని, ప్రతీ గర్భిణీ ఐరన్ లోపంతో ఉండకుండా ప్రసూతి అయ్యే రోజు వరకు 180ఐరన్ మాత్రలు తీసుకోవాలని, ప్రతీరోజు ఎక్కువ సేపు విశ్రాంతి అవసరమని, అంగన్‌వాడీలో అందించే పోషకాహారం తీసుకోవాలన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా నాగేశ్వరరావు ఎన్నిక



***ఇల్లందు,మార్చి, ప్రబాతవార్త18:***
రెండు రోజుల క్రిత ఇల్లందు పట్టణంలో జరిగిన ఆర్యవైశ్య కుల సంఘం ఎన్నికల్లో ప్రొద్దుటురి నాగేశ్వరరావు ఘన విజయం సాధించారు.ఉత్కంటటౌభరితంగ సాగిని ఈ ఎన్నికల్లో తన ప్రత్యర్ధి గౌరిశెట్టి కృష్ణ పై 61 ఓట్ల మెజార్టీతో గెలుపొందరు.మొత్తం 517 ఓట్లు పోల్ ఆవ్వగా కృష్ణకు 228 ఓట్లుగెలుపొందిన నాగేశ్వరరావుకు 298 ఓట్లు వచ్చాయి. వారం రోజుల పాటు నువ్వనేనా అన్నట్లు తలపడిన ఈ ఇద్దరు విజయం కోసం పట్టణంలోని ఆర్యవైశ్యులతోపాటు ఇతరులు సైతం ఉత్కంటంగ ఎదురు చూసారు.గెలుపొందిన నాగేశ్వరరావును వారి కుల పెద్దలతో పాటు రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధులుఅభినందనంలు తెలిపారు.ఇదిఇలా ఉండగ నాగేశ్వరరావు గెలుపుకోసం కృషి చేసిన ఆర్వపల్లి రాధాకృష్ణను ఈ సందర్భంగ సన్మానించారు.

## హలో మాదిగ-ఛలో సూర్యపేటను విజయవంతం చేయండి

***ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త18:***



సూర్యపేటలో నిర్వహించే హలో మాదిగ- ఛలో సూర్యపేట సమావేశాన్ని విజయవంత చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ సోదరులకుటీఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మేకల శ్యామ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగ అయన సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రధానంగ ఎస్సీ వర్గీకణ మాదిగల అభివృద్ధి జెండాగా సాగే ఈ సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పెరిగిన హమాలీల కూలీ రేట్లు



***ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త18:***
మండలంలోని కొమరారం,రొంపేడు పరిధిలో పనిచేస్తున్న హమాలీల కూలీ రేట్లు పెంపు కోసం సోమవారం పోలలారంలో ఇఫ్టూ అనుబంధ హమాలీసంఘం అధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు,వ్యాపారస్తులకు మధ్య చర్చలు ఫలించినట్లు సంఘం భ్యాదులు తెలిపారు.గత రేట్ల పైన 15 నుంచి 20 పెరిగాయనిఈ రేట్లు వచ్చే ఏడాది నవంబర్ 15 వరకు అమలులో ఉంటాయన్నారు.ఈ సమావేశంలో వ్యాపారస్తులు వెంకన్న,మనోహర్,ఉపేదంర్,ఉమామహేశ్వరరావురమేష్,శ్రీను,చందర్,యూనియన్ నాయకులు సారంగపాణి, వీరన్న, శ్రీనువాస్, బిక్షం,తారాచంద్, కృష్ణ,శంకర్,రామారావు,సురేష్,చంటి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహాస్వామి కళ్యాణం





*దమ్మపేట రూరల్ ,మార్చి 18 ప్రభాతవార్త :*

స్థానిక మండల పరిదిలోని గొర్రెగుట్టలో స్వయంభూ గా వెలసిన శ్రీ లక్ష్మీనరసింమా స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా ఆలయకమిటీ సభ్యులచే నిర్వహించబడినది. 9వ వార్షికోత్సవం సందర్బంగా ఈ నెల 16 నుండి 18 వరకు నిర్వహించిన ప్రత్యేక విశిష్ట పూజలు, స్వామివారికి అభిషేకాలు, హోమాలు ,యాగాలలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. సోమవారం నాడు జరిపిన శాంతి కళ్యాణ మహోత్సవకార్యక్రమానికి చుట్టు ప్రక్కల పల్లె ప్రాంతాలనుండియే గాక ఆంధ్రా, భద్రాద్రి, రాజమండ్రి, వైరా, సత్తుపల్లి, తదితర ప్రాంతాలనుండి వేలాదిగా భక్తులు రావడంతో ఆ ప్రాంతమంతా ఓం నారాయణ అంటూ లక్ష్మీ నరసింహాస్వామి వారి శరణుఘోష తో మారుమ్రోగింది. ఆలయకమిటీ ధర్మకర్త అడపా రామకృష్ణారావు పర్యవేక్షణలో కమిటీ సభ్యులు వివిద గ్రామాల పెద్దల సహకారంతో దాదాపుగా 5వేల మంది భక్తులకు అన్నసంతర్పణ గావించారు. ఈ కార్యక్రమాన్ని జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి దారా మల్లికార్జునరావుల ద్వారా ప్రారంభించారు. ఆలయ అర్చకులు విజయసారధి చేత వేదమంత్రోశ్చరణతో శ్రీ లక్ష్మీనరసింమాస్వామి వారి దివ్య శాంతి కళ్యాణం వైభవంగా నిర్వహించబడినది. సాయంత్రం సమయంలో గండుగులపల్లి గ్రామంలో ప్రత్యేక దేవస్థాన రధంపై శ్రీ స్వామి వారి ఊరేగింపు, తిరునాళ్ళ జాతర నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

# ప్రారంభమైన టెన్త్ పరీక్షలు

## పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట చర్యలు





*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

10వ తరగతి వార్షిక పరీక్షలు అశ్వారావుపేట మండలంలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. అశ్వారావుపేట మండలంలోని సున్నంబట్టి ఆశ్రమ గురుకుల పాఠశాల, అశ్వారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల, అశ్వారావుపేట జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వద్దకు గంట ముందే విద్యార్థిని, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కాగా కేంద్రాల వద్ద విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకార్యలను ఏర్పాటు చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చికెన్‌ఫాక్స్‌తో బాధపడుతున్న విద్యార్థికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి వైద్యుల పర్యవేక్షణలో పరీక్ష వ్రాయించారు. కాగా తొలిరోజు జరిగిన తెలుగు పరీక్షకు మూడు కేంద్రాలను కలుపుకొని 641 మంది విద్యార్థులకు గాను 637 మంది హాజరై పరీక్ష వ్రాయడం జరిగింది. నలుగురు గైర్హాజరు అయ్యారు. ఇదిలా ఉండగా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును ఎస్ఐ శ్రీరాముల శ్రీను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రానికి చుట్టుపక్కల ప్రాంతాలలో జిరాక్స్ షాప్స్‌ను మూసివేయించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కావున చుట్టుపక్కల గుమ్మిగూడవద్దని, అనధికారిక వ్యక్తులకు పరీక్షా కేంద్రంలోనికి ప్రవేశం లేదని ఎస్ఐ తెలిపారు.

# ఎండిపోతున్న పంటలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి

## ఎండిన పొలాలకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం ఇవ్వాలి

### -మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



*తుంగతుర్తి, మార్చి 18 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పచ్చని పైరులతో అలరారిన పంటలు నేడు సాగునీరు లేక బోర్లలో నీరు అడుగంటి వరి పొలాలు ఎండుతున్న పరిస్థితిని చూసి రైతన్న అప్పుల పాలవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు అందించడంలో విఫలమైందని, ఏప్రిల్ 10 వరకు సాగునీరు ఇచ్చి ఎండుతున్న పంటలను కాపాడాలని, ఎండిన పంటలకు ఎకరాకు రూ. 25వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీలు మారుతున్న నాయకులను చేర్చుకునే దాని మీద ఉన్న శ్రద్ధ ప్రజల సంక్షేమం మీద లేదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీశైలం, మండల యూత్ అధ్యక్షులు పోగుల శ్రీకాంత్‌రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ గోపగాని రమేష్, గోపగాని

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్ఐ రామ్మూర్తి

*కొండమల్లేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఎస్సీ గురుకుల, మటిల్డ హైస్కూల్, నాగార్జున గ్రామర్ హైస్కూల్ జరిగే పదో తరగతి పరీక్ష కేందా్రలను సోమవారం కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉంటుందని, మాస్ కాపీయింగ్‌కు విద్యార్థిని, విద్యార్థులు పాల్పడకుండా ఆధ్యాపకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ప్రజలు గుంపులు గుంపులుగా ఉండకూడదని తెలిపారు. పదో తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లో విద్యాశాఖ పూర్తి ఏర్పాట్లు చేసిందని అన్ని కేంద్రాల్లో సీసీ కెమరాలు ఏర్పాటు చేయడంతో పాటు మాల్ ప్రాక్టీస్‌ను కట్టడి చేసేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144సెక్షన్ విధించినట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతా ల్లోని జీరాక్స్ షాపులను ఎగ్జామ్స్ సమయంలో మూసివేసినట్లు తెలిపారు. మరోవైపు పరీక్షా కేంద్రాల తనిఖీ కోసం 144సెక్షన్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్‌లను ఏర్పాటు చేశామన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు



*దమ్మపేట రూరల్ ,మార్చి 18 ప్రభాతవార్త :*

ఎక్కడా ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా పదవతరగతి పరిక్షలు ప్రారంభమయ్యాయి. మొత్తం మండలంలో 5 పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖాధికారి కీసరి లక్ష్మీ పేర్కొన్నారు. మొదటి రోజున మొత్తం విద్యార్దులు 771 మంది పరిక్షలకు హాజరయ్యారు. 5 పరిక్షా కేంద్రాలకు గాను 47 మంది పర్యవేక్షకులను ఏర్పాటు చేశారు. జడ్‌పిహెచ్‌ఎస్ దమ్మపేట సెంటర్ నందు 160 మంది విద్యార్దులకు 10మంది పర్యవేక్షకులు,ట్రైబల్ వెల్ఫేర్ సెంటర్ నందు 180 మంది విద్యార్దులకు 10మంది పర్యవేక్షణ, డి.గొల్లగూడెం సెంటర్ నందు 210 మంది విద్యార్దులకు 12 మంది పర్యవేక్షణ,అంకంపాలెం సెంటర్ నందు 116 మంది విద్యార్దులకు 8 మంది పర్యవేక్షణ,నాగుపల్లి సెంటర్ నందు 105 మంది విద్యార్దులకు 7 మంది పర్యవేక్షణ ఉపాధ్యాయులను హాజరుపరిచినట్లు ఎంఇవో తెలిపారు. మొదటి రోజు ఎటువంటి ఇబ్బంధులు తలెత్తకుండా ప్రశాంతంగా ముగియడంతో అధికారులకు, విద్యార్దులకు కాస్తంత ఊరట కలిగిందని చెప్పవచ్చు.

## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు బ్రేక్

*అశ్వారావుపేట రూరల్, మార్చి 18 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాజ్యోతి పథకాల కోసం చేసుకుంటున్న దరఖాస్తులకు బ్రేక్ పడింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపధ్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజాపాలన దరకాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను తాత్కాలికంగా ఎన్నికల కోడ్ ముగిసే వరకూ నిలిపివేయడం జరిగిందని ఎంపిడిఓ శ్రీనివాసరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున అశ్వారావుపేట మండలంలోని ప్రజలు సహకరించాలని కోరారు.

## ఈనెల 20న ద్విచక్రవాహనాల వేలంపాట

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పలు కేసుల్లో పట్టుబడిన ద్విచక్రవాహనాలను ఈనెల 20న బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ అధికారి జానయ్య పేర్కొన్నారు. పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలను 20వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో వేలంపాట జరుగుతుందని ఆసక్తి గల వారు పాల్గొనాలని కోరారు.

## వాయిదా పడిన వారపు సంత వేలంపాట

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల వారపు సంతకు సంబంధించిన వేలంపాట వాయిదా పడింది. నేడు అనగా 19వ తేదీ జరగాల్సిన వేలంపాట అనివార్య కారణాల వలన వాయిదా పడిందిన తిరిగి నిర్వహించే తేదీని తెలపడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి సోమవారం తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్ పరీక్షలు

*దమ్మపేట, మార్చి 18 ప్రభాతవార్త:*

10వ తరగతి వార్షిక పరక్షలు దమ్మపేట మండలంలో సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, డి గొల్లగూడెం ఆశ్రమ గిరిజన గురుకుల పాఠశాల, అంకంపాలెం గిరిజన గురుకుల ఆశ్రమ బాలికల పాఠశాల, నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందుకు గాను విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు నిర్వహించారు.

# ప్రతి పరీక్ష కేంద్రాలు పరిశీలన, ఫ్లయింగ్ స్క్వాడ్




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు

**కారేపల్లి, మార్చి 18, (ప్రభాతవార్త) :** తెలంగాన రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభం కాగా సింగరేణి మండలంలో తెలుగు పరీక్షకు 100శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైయ్యారు. మండల కేంద్రమైన కారేపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోడల్ స్కూల్ కోమట్లగూడెం కోమట్లగూడెం పాఠశాలల్లో 10పరీక్షలు నిర్వహిస్తున్నారు. మండలంలో 539మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైతుండగా తెలుగు పరీక్షలో 3కేంద్రాల్లో 539మంది విద్యార్థులు పరీక్షకు హాయిగా



కారేపల్లి హైస్కూల్ సెంటర్ నందు 201 విద్యార్థులకు గాను 201మంది కోమట్లగూడెం సెంటర్ యందు 179మందికి 179మంది ప్రారంభ పరీక్షకు హాజరైయ్యారు. 3పరీక్ష కేంద్రాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ జయరాజ్ ఆధ్వర్యంలో బృందం పరిశీలించి పరీక్ష ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు



త్రాగునీటి సౌకర్యం వైద్య సదుపాయం ఇతర ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని ఆయా కేంద్రాల సూపరింటెండెంట్లకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉన్నందున నిబంధనలకు విరుద్దంగా ఎవ్వరు వ్యవహరించవద్దని తెలిపారు.

# నడిచిన రైళ్ళను పునరుద్ధరించాలి...

**కారేపల్లి,మార్చి 18, (ప్రభాతవార్త) :** డోర్నకల్ నుండి కారేపల్లి జంక్షన్ మీదుగా భద్రాచలం రోడ్డుకు గతంలో నడిచిన రైళ్ళను పునరుద్దరించాలని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.... కరోనా సమయంలో రద్దు చేసిన రైల్వే శాఖ ఇంతవరకు ఆ రైళ్ళను పూర్తి స్థాయిలో పునరుద్దరించలేదని, నడుస్తున్న 1,2రైళ్ళను కూడా కారేపల్లి లైన్‌లో గతంలో ఆగిన అన్ని స్టేషన్‌లలో హాల్టింగ్ ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. గతంలో నడిచిన రైళ్ళను పునరుద్దరించాలని రైల్వే అధికారులకు, పార్లమెంట్ సభ్యులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చి మొరపెట్టుకున్న ఫలితం లేదని అన్నారు. కరోనా మహమ్మారి ఉధృతి తగ్గిన తర్వాత దేశవ్యాప్తంగా అన్ని రైళ్ళను పునరుద్దరించగా, గిరిజన ప్రాంతమైన డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వరకు నడిచే రైళ్ళలో మాత్రం 1,2 మినహా మిగతా రైళ్ళను పునరుద్దరించకపోవడం పట్ల ఈ ప్రాంతంపై రైల్వే శాఖకు ఉన్న వివక్ష ఏమిటో స్పష్టమౌతుందని అన్నారు. అంతే గాక కారేపల్లి రైల్వే స్టేషన్‌లో కరోనాకు ముందు రిజర్వేషన్ కౌంటర్ ఉండగా కరోనా తర్వాత ఆ రిజర్వేషన్ కౌంటర్‌ను కూడా ఎత్తివేశారు. ఈ రైల్వే లైన్‌లో నిత్యం గూడ్స్ రైళ్ళ ద్వారా బొగ్గు డొలమైట్ రాయిని గూడ్స్ రైళ్ళ ద్వారా సరఫరా చేస్తూ రూ. కోట్లు ఆర్జిస్తున్న రైల్వే శాఖ ఈ రైల్వే లైన్‌లోని ప్రయాణికుల సౌకర్యాలపై మాత్రం చిన్నచూపు చూస్తోందని వాపోయారు. కాపెల్లి జంక్షన్ రైల్వే లైన్‌లో రైళ్ళ పునరుద్దరణ, పైన పేర్కొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ 10అంశాలతో కారేపల్లికి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి "మా జంక్షన్ మా మేనిఫెస్టో" పేరుతో ఒక కరపత్రం రూపొందించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంటు స్థానం నుండి గెలిచే అభ్యర్థి కారేపల్లి జంక్షన్ రైల్వే లైన్‌లో రైళ్ళ పునరుద్దరణ, రైల్వే సమస్యల పరిష్కారానికి కట్టుబడాలని డిమాండ్ చేస్తూ ఈ మేనిఫెస్టోను ఖమ్మం పార్లమెంట్ స్థానానికి పోటీ చేసే ప్రతి అభ్యర్థికి ఇవ్వడం జరుగుతుందని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి తెలిపారు.



# కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

**వైరా,మార్చి18,(ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ప్రకటించి జీవో ఇవ్వడం పట్ల వైరా కమ్మజన సేవా సమితి హర్షం ప్రకటించింది. వైరాలోని కమ్మవారి కళ్యాణ మండపంలో కమ్మజన సేవా సమితి సమావేశం సోమవారం నిర్వహించారు. కమ్మ కులస్తుల చిరకాల కోరిక కమ్మ కార్పొరేషన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్యాబినెట్ ఆమోదం తెలపడంతో వైరాలో కమ్మజన సేవా సమితి సభ్యులతో పాటు కమ్మ సంఘం హర్షం వ్యక్తం చేసింది. కమ్మజన సేవా సమితి సభ్యులతో పాటు కమ్మ సంఘం హర్షం వ్యక్తం చేసింది. కమ్మజన సేవా సమితి అధ్యక్షులు చింతనిప్పు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు అభిప్రాయాలు వెల్లడిస్తూ కమ్మ కులస్థులు కూడా పేదవారు



ఉన్నారని, ఆర్థికంగా సామాజికంగా ఎదుగుదలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుకున్నారని, అది ఈనాటికి నెరవేరిందని వారన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజుల్లోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని వక్తలు అన్నారు. కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించిన ఇతర నాయకులకి కమ్మజన సేవా సమితి రుణపడి ఉంటామని అన్నారు. కమ్మ సంఘం కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకు, రాజ్యసభ సభ్యులు గారపాటి రేణుకాచౌదరికి, ఏర్పాటుకు సహకరించిన ఇతర నాయకులందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మజన సేవా సమితి నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, చెరుకూరు చలపతిరావు, సూర్యదేవర శ్రీధర్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్‌రావు, దామా వీరయ్య, మందడపు మధుసూదన్‌రావు, చింతనిప్పు రాంబాబు, తోటకూర శ్రీకాంత్, శ్రీరామనేని విజయభాస్కర్, కొత్తా వెంకటేశ్వర్‌రావు, కృష్ణప్రసాద్, రాంబాబు, సూర్యదేవర కృష్ణప్రసాద్, ఎం.కృష్ణారావు, కె.జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు

**కొణిజర్ల,మార్చి18,(ప్రభాతవార్త):** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం మండల పరిధిలో మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంత వాతావరణంలో ముగిసిందని స్థానిక కొణిజర్ల మండల విద్యాశాఖ అధికారి మోదుగు శ్యాంసన్ ఓ ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం మొదటిరోజు తెలుగు పరీక్షకు విద్యార్థులు పండుగ వాతావరణంలో పరీక్షా సమయానికన్నా ముందే హాజరై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష వ్రాశారని తెలిపారు. మండల పరిధిలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో కలిపి మొత్తం 706 మంది విద్యార్థులకు గాను 700 విద్యార్థులు హాజరు కాగా, ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. మండల పరిధిలో మొత్తం 99.15% విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించారు.

## బీఆర్ఎస్‌కు మండల అధ్యక్షుడు రాజీనామా

**కారేపల్లి,మార్చి 18, (ప్రభాతవార్త) :** సింగరేణి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదబోయిన ఉమాశంకర్ సోమవారం తన పదవికి రాజీనామా చేస్తూ జిల్లా అధ్యక్షుడు కి పంపడంతో మండల టీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. సింగరేణి మండలంలో టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు అన్ని వర్గాలను కలుపుకుపోయి అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థి తరుపున విశేషంగా ప్రచారం నిర్వహించారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పార్టీ ఆదేశానుసారం తన విధులు నిర్వహిస్తూ కార్యకర్తలను ప్రతినిత్యం చైతన్య పరచడంతో సఫలీకృతుడయ్యాడు. ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఓటమికి గురి అయిన తర్వాత మండల టీఆర్ఎస్ లో స్తబ్దత నెలకొంది. పలువురు ప్రజా ప్రతినిధులు టీఆర్ఎస్ నాయకులు పార్టీని విడిచి వెళ్లారని గత కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతున్న క్రమంలో పార్లమెంట్ ఎన్నికల ముందు మండల అధ్యక్షుడు ఉమాశంకర్ పార్టీకి రాజీనామా చేయడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉమాశంకర్ తన రాజీనామా లేఖలో వ్యక్తిగత కారణాల వల్ల పార్టీలో కొనసాగలేనని, (ఎంపీటీసీ, తొడితల గూడెం) దాదాపు గత 4సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీలో కొనసాగు తున్నానని తెలుపుతూ... వ్యక్తిగత కారణాల దృష్ట్యా నేను నా అధ్యక్ష పదవికి, బీఆర్ఎస్ పార్టీని వీడాలని నిర్ణయించుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. పార్టీలో సహకరించిన పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలాధ్యక్షుడు బాటలోనే పలువురు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రముఖ నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సమాయత్తమౌతున్నట్లు తెలుస్తుంది.



## కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు

**కారేపల్లి, మార్చి 18, (ప్రభాతవార్త) :** ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందుకు మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు సీఐ బి తిరుపతిరెడ్డి తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.... ఎవరైనా తమ వాహనాలలో అక్రమంగా నగదును తరలించరాదని అన్నారు. రూ. 50వేలకు మించి తీసుకువెలుతున్నప్పుడు ఆ డబ్బుకు తగిన ఆధారాలు చూపించాలని, లేనిచో ఆ డబ్బును, వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలు అయ్యేంతవరకు అక్కడ చెక్‌పోస్ట్‌ను నిర్వహించడం జరుగుతుందని, ఎవ్వరూ అక్రమంగా మద్యాన్ని, నగదును రవాణా చేయవద్దని కోరారు. ఎన్నికల నేపథ్యంలో ఏ రాజకీయ పార్టీ నాయకులు కానీ, మండలంలో ఎక్కడా ఏలాంటి అలజడి సృష్టించవద్దని, అలా అల్లర్లు రేపిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యం

**వైరా,మార్చి18,(ప్రభాతవార్త):** నిరుపేదలను, అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా వైరా గ్రేట్ విజన్ క్లబ్ పనిచేస్తుందని, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు జిఎంటి కోఆర్డినేటర్ పుంప్ర శ్యామ్‌బాబు అన్నారు. గత 8 నెలల కాలంలో ఎంతో మందికి నిత్యవసర సరుకులు అందించామని, వృద్ధులకు అనాధలకు, అభాగ్యులకు నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందించామని వారు తెలిపారు. రాబోయే నాలుగు నెలల కాలంలో కూడా విస్తృత సేవలు అందించి జిల్లాలో నెంబర్‌వన్ స్థానంలో ఉండాలని రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు అన్నారు. సోమవారం లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ నందు సేవా కార్యక్రమం వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు పుంప్ర వరలక్ష్మి ఆధ్వర్యంలో అన్నారుగూడెంకి చెందిన వృద్ధ దంపతులు తొర్ర పాటి దాను, మంగమ్మకు నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందం చారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ పుంప్ర శ్యామ్ బాబు, ఆర్‌టిసి లగడపాటి ప్రభాకర్‌రావు, గంగవరపు కిషన్, డాక్టర్ రవిచంద్ర, పుయ్యూరు రామకృష్ణ, కె.గోపి, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పది పరీక్షలు తొలి రోజు ప్రశాంతం

### 6 పరీక్షా కేంద్రాల నుండి 1091 మంది విద్యార్థుల హాజరు



**సత్తుపల్లి,మార్చి 18, ప్రభాతవార్త:** పదోతరగతి పబ్లిక్ పరీక్షలు సత్తుపల్లి మండలంలో తొలి రోజు సోమవారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మండలంలో విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు గాను ప్రభుత్వం 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో 180 మంది, సత్తుపల్లి బాలికల పాఠశాల్లో 250 మంది, ఎన్టీఆర్‌నగర్‌లో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 155 మంది, జ్యోతి నిలయం పాఠశాలలో 118 మంది, మండల పరిధిలోని బి. గంగారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 161 మంది చొప్పున మొత్తం పై ఆరు పరీక్షా కేంద్రాల్లో 1091 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరై పరీక్షలు రాయడం జరిగింది. ఈ పరీక్షలు ఉదయం 9.30 నిల నుండి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు పరీక్షలు రాశారు. పై పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ విధించారు. పరీక్షా కేంద్రాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్ల సౌకర్యాలు, ఫస్ట్‌ఎయిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేయ డం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి బి.రాములు తెలిపారు.. పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లతో పరీక్షా కేంద్రాల్లో విద్యార్థినీ, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు గాను ప్రభుత్వ ఆదేశానుసారం ప్రకారం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో రాములు తెలిపారు. బస్టాండ్ నుండి పరీక్షా కేంద్రాల వరకు ప్రభుత్వం విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాలకు 58 మంది ఇన్విజిలేటర్లను ప్రభుత్వం నియమించడం జరిగిందని ఎంఈవో రాములు తెలిపారు.

**నూరుశాతం ఫలితాల కోసం కృషి : ఏఎస్‌డబ్ల్యూ**

పదవతరతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం కోసం సత్తుపల్లి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చినట్లు సత్తుపల్లి ఏఎస్‌డబ్ల్యూ లక్ష్మీ నారాయణ సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు. సత్తుపల్లి డివిజన్ పరిధిలో ఉన్నటువంటి సత్తుపల్లి, బాలికల మరియు బాలుర, వేంసూర, కుంచపర్తి, పెనుబల్లి, కల్లూరు, కిష్టారం తదితర గ్రామాల్లో వసతి గృహాల్లో పదవతరగతి చదువుతున్న 191 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నట్లు ఏఎస్‌డబ్ల్యూ లక్ష్మీనారాయణ తెలిపారు.

## నగరి ప్రీతంకు ఘనంగా సన్మానం

*గుండాల ప్రభాతవార్త:* ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమింపబడిన నగరి ప్రీతం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర దళిత విభాగం కన్వీనర్ పులిగిల్ల బాలయ్య ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బుగ్గ మైసయ్య, ఎర్రకలమ్మ శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కోట స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సుక్క స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బొల్లెపల్లి అశోక్, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సిహెచ్.మల్లేష్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భాగయ్య, మేడ్చల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీహరి, పులిగిల్ల కార్తిక్ తదితరులు అభినందనలు తెలిపారు.

# అడవిలో హత్య...?


### -ఇద్దరిని హతమర్చినట్లు వదంతులు

### -కలప స్మగ్లర్లు..? కొరియర్లు? అన్న అనుమానం...

**చర్ల ప్రభాతవార్త:**

తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని భీమవరం పాడు.. మజ్జారు కొత్తపల్లి అటవి ప్రాంతంలో ఇద్దరిని హత్యచేసినట్లు సోమవారం మధ్యాహ్నం వదంతులు వినిపించారు. హత్య జరిగినట్లు మీడియాకు సైతం తెలియడంతో పాత్రికేయులు సరిహద్దులోని పూసుగుప్ప బీమారంపాడు మజ్జారి కొత్తపల్లి అటవిప్రాంతంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయినా మృతదేహాల అనవాళ్లు కనిపించలేదు. కాగా ఛత్తీస్‌ఘడ అటవిప్రాంతం నుండి యదేచ్చగా టేకు, కలప స్మగ్లింగ్ అవుతుంది. దీంతో కలప స్మగ్లర్లకు మావోయిస్టులు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. మరో వదంతి సైదం వినిపిస్తుంది. పోలీస్ ఇన్ఫార్మర్‌గా వ్యవహరిస్తున్న ఇరువురు వ్యక్తులను మావోయిస్టులు హత్య చేసారన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నారు. మజ్జారు కొత్తపల్లి గ్రామ సమీపంలోని జామాయిల్ తోటలో మొండెంలేని రెండు మృతదేహాలు ఉన్నాయన్న పుకార్లు వినిపించాయి. అటవి ప్రాంతానికి వెళ్లిన మీడియా బృందానికి మావోయిస్టులు రహదారికి అడ్డంగా చెట్లు నరికి పడేసిన దృశ్యాలు కనిపించాయి. పూసుగుప్ప పూజారికాంకేర్ రహదారికి పొడవునా భారీ వృక్షాలను నరిహి రవాణా సౌఖర్యానికి ఆటంకం కలిగించారు. హత్య ఘటనపై పోలీసులు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనపై సిఐ రాజువర్మను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్ అందుబాటులో లేదు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



**పినపాక, మార్చి 18, ప్రభాతవార్త**

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సూర్యానారాయణ, ఎంపిడిఓ రామకృష్ణ సోమవారం పరిశీలించారు. ఇ.బయ్యారం గ్రామ పంచాయతీలోని గల జడ్పి ఉన్నత పాఠశాల, పిఎస్ ఇ.బయ్యారం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు జరిగే నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని మౌలిక వసతులు కల్పించాలని, స్థానిక ప ంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో సిబ్బంది అలసత్వం వహించినా, ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తప్పవని బిఎల్ఓలకు సూచించారు. విద్యుత్ సౌకర్యం, సరైన వెలుతురు, మంచినీటి సౌకర్యం, మూత్రశాలలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా కేంద్రాల వద్ద ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు బాలకృష్ణ, ఇ.బయ్యారం కార్యదర్శి జైపాల్‌రెడ్డి, స్థానిక బిఎల్ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## పది పరీక్షలకు ఒకరు గైర్హాజరు



**కల్లూరు, మార్చి 18, ప్రభాతవార్త**

మండలంలో పది పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. 4 సెంటర్లలో జరిగిన పరీక్షల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 176 మందికి గాను 175 మంది, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 145 మందికి 145 మంది, గురుకుల కళాశాలలో 229 మందికి గాను 229 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నకోరుకొండిలో 142 మందికి 142 మంది హాజరైనారు. ఒకరు గైర్హాజరైనట్లు ముఖ్య పర్యవేక్షకులు తెలిపారు.

## సత్తుపల్లిలో పోలీసు కవాత్



**సత్తుపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:**

దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు 7 విడతలలో నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడంతో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు దేశ వ్యాప్తంగా అమలుల్లోకి రావడం జరిగింది. దీనిలో భాగంగా ఈ రోజు నుండి జూన్ 6వ తేదీ వరకు ఎన్నికలు నిబంధనలు పాటించాలని, ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు మరియు రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు ఈ రోజు నుండి ఎన్నికలు పూర్తయ్యేంత వరకు నిబంధనలు పాటించాల్సిందిగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సోమవారం నుండి ప్రభుత్వ శాఖల అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాలను అమలు చేసేందుకుగాను నిమఘ్నమయ్యారు. దీనిలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు ఆధ్వర్యంలో సిఐ టి. కిరణ్ మరియు కేంద్ర బలగాలు (సిఐఎస్ఎఫ్) తో మున్సిపాలిటీలోని ప్రధాన వీధుల్లో సోమవారం కవాతు నిర్వహించారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించగా, అదే తరహాలో మే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గాను ముందస్తు జాగ్రత్త చర్యగా స్థానిక పోలీసులు కేంద్ర బలగాలతో సత్తుపల్లి పట్టణంతో పాటు రాజీవ్‌నగర్, ఎన్టీఆర్‌కాలనీ, కాకర్లపల్లి రోడ్డు, వెంగళరావునగర్ పలు ప్రాంతాల్లో కవాతు నిర్వహించారు. ఎన్నికలు పూర్తయ్యేంత వరకు నియోజకవర్గంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు 30 యాక్టు అమలులో ఉండటంతో పాటు ఎక్కడికక్కడ గుంపులు గుంపులుగా తిరగడంకానీ, సభలు, సమావేశాలతో పాటు వాహనాలతో ప్రచారాలు తదితర విషయాలు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడానికి వెనుక దుగు వేసే ప్రశక్తే లేదని హెచ్చరిస్తున్నారు. ఎన్నికలు పూర్తయ్యేం త వరకు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సహకరించాలని పోలీసులు కోరుతున్నారు. పేకాట, కోడి పందాలు వంటి జూదాలకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఈ కవాతు కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సిఐ వెంకటేష్, సత్తుపల్లి డివిజన్ పరిధిలోని వేంసూరు, పెనుబల్లి, కల్లూరు ఎస్ఐలు వీర్రప్రసాద్, వెంకటేశం, ఎస్.కె. షాకీర్ మరియు డివిజన్‌లోని పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు 100 మంది పాల్గొన్నారు.

# పండితాపురంలో ముస్తాబైన రామలింగేశ్వరస్వామి ఆలయం

## నేటి నుండి కళ్యాణ మహోత్సవ వేడుకలు

కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో రామలింగేశ్వరస్వామి వారి ఆలయం ముస్తాబు అయింది. మంగళవారం నుండి 22వ,తేదీ వ రకు శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు కొండాయిగూడెం, కొమ్మినేపల్లి, పండితాపురం భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తుండటంతో

ఆలయాన్ని అన్ని రంగాల్లో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో ముంచెత్తారు. మహోత్సవ వేడుకల్లో భాగంగా 19న తోరణాలంకరణ, పెండ్లి కుమారుని చేయుట, ధ్వజారోహణ, 20న మహన్యాస పూర్వక ఏకదశ రుద్రాభిషేకం, స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 21న స్వామి వారి ఊరేగింపు, 22న మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహించిన్నట్లు తెలిపారు.





కళ్యాణ మహోత్సవ కార్యక్రమం, జాతరలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం, కొమ్మినే పల్లి, పండితాపురం భక్త బృందం పిలుపునిచ్చారు. కళ్యాణం సందర్భంగా దేవాలయ అలంకరణ కార్యక్రమాలు, జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నీటి వనరులు, వాహనాల పార్కింగ్ స్థలం, వివిధ రకాల షాపులకు స్థల కేటాయింపును పూర్తి చేయడం జరిగిందని సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడేపూడి విఠల్‌రావు, కొండాయిగూడెం మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లిఖార్జునరావు, బానోతు నర్సింహనాయక్, మేకపోతుల మహేష్, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ఎల్‌హెచ్‌పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్, తొండల ముత్తయ్య, బండి లక్ష్మీనర్సు, జలగం శ్రీను, చల్ల వెంకన్న, సాంబశివరావు, బండి నాగరాజు, బొమ్మగాని పిచ్చయ్య, బి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## వల్లబి జెక్ ఫోస్ట్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్





ముదిగొండ,మార్చి 18, ప్రభాతవార్త :

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా సరిహద్దులో పటిష్టమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ ధత్ తెలిపారు. సోమవారం ముదిగొండ మండలం వల్లబి చెక్‌పోస్ట్‌ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడతూ... జిల్లాలో మోహరించిన కేంద్ర పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు తనిఖీలు ముకమ్మరం చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని నగరం నుంచి వెలుతున్న వాహనాలను తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్దంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి, సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50వేలకు మించి నగదు తీసుకువెళ్ళరాదని, పెద్దమొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. జిల్లాలో 12ఎప్ఎస్టీ, 15ఎప్ఎస్టీ, 2ఇంటిగ్రెటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24+7 గట్టి నిఘా ఉంచామని తెలిపారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:

కామేపల్లి 33/11కేవీ ఉపకేంద్రం పరిధిలోని 11కేవీ ఊట్కూరు ఫీడర్‌లోని తాళ్ళగూడెం, టేకులతండా, జోగూడెం గ్రామాలలో మంగళవా రం ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీ నివాసులు తెలిపారు. ఈ విషయాన్ని గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. చెట్ల కొమ్మలు తొలగింపు కార్యక్రమం, లైన్ల మరమ్మత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

## లక్ష్య సాధనకు పేదరికం ఆటంకం కాదు...

కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:



“పేదవాడిగా పుట్టడం నీ తప్పు కాదు... కానీ పేదవాడిగా మరణించడం మాత్రం నీ తప్పే” అని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అన్నారు. అవును ఆ మేధావి చెప్పిన మాటలు 100/100శాతం నిజం. వివిధ సమస్యలను సాకుగా చెప్పి విజయం సాధించలేకపోయామంటూ చాలా మంది యువత చెప్తుంటారు. కొందరు మాత్రం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాటలనే ఆదర్శంగా తీసుకుని ఆనుకున్న లక్ష్యాన్ని సాదిస్తుంటారు. అలా అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు..ఓ నిరుపేద కుటుంబ యువకుడు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం శ్రీరాంనగర్‌తండాకు చెందిన ఆంగోత్ దశరథ్ పద్మ దంపతుల ప్రథమ పుత్రుడు ఆంగోత్ మహేష్ కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రాడ్యుయేట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ (ఎన్‌ఎల్‌సి)గా ఎంపికై పేదరికం లక్ష్య సాధనకు ఆటంకం కాదని నిరూపించాడు. అతని కృషి ,పట్టుదలను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సోమవారం ప్రశంసించారు. శుభాకాంక్షలు కూడా తెలిపారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

పెద్దపూర, మార్చి 18 ప్రభాతవార్త:

పది పరీక్షలు సోమవారం మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. . జీహెచ్‌ఎస్‌లో 139మంది విద్యార్థులకు 139మంది విద్యార్థులు హాజరైయ్యారు. సేయింట్ జోసఫ్ పాఠశాలలో 170మంది విద్యార్థులకు గాను 170మంది విద్యార్థులు హాజరయ్యారు. జడ్పీహెచ్ఎస్ పెద్దపూరలో 240మంది విద్యార్థులకు గాను 238మంది విద్యార్థులు హాజరయ్యారు.

## ప్రశాంతంగా 10 పరీక్షలు ప్రారంభం





కామేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. కామేపల్లి, ఎంజేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో 287మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైయ్యారు. పరీక్షా కేంద్రాలను తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, సిబ్బంది పనితీరు, విద్యార్థుల హాజరుశాతం, పరీక్షా కేంద్రాల వద్ద వేసవికాలం దృష్ట్యా విద్యార్థుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందం కూడా కేంద్రాలను సందర్శించారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. ఎండాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్య సౌకర్యార్థం పరీక్షా కేంద్రాల ఆవరణలో వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేశారు. పరీక్షలను ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్‌ను కూడా అమలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

## పిఓడబ్ల్యు రాష్ట్ర కోశాధికారి టి.ఝాన్సీలక్ష్మి

ఖమ్మం రూరల్, మార్చి 18, ప్రభాతవార్త

దేశంలో మునుపెన్నడు లేని విధంగా బిజెపి కేంద్ర ప్రభుత్వ పాలనలో పాసిస్ట్ మతోన్మాద విధానాలు పెరిగిపోయి అమాయక ప్రజలు బలవుతున్నారని, ఆ విధానాలకు వ్యతిరేకంగా మహిళలు చైతన్యవంతంగా పోరాడాలని ప్రగతిశీల మహిళ సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర కోశాధికారి టి.ఝాన్సీ లక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో శ్రామిక మహిళలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులు నిర్వహిస్తున్న పని ప్రదేశంలో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ మోడీ 2016 సంవత్సరం నుంచి బేటి బచావో, బేటి పడావో నినాదం చేపట్టారన్నారు. నిర్భర భారత్, వికసిత్ భారత్, అచ్చేదిన్ లాంటి నినాదాలు చూస్తే చాలా అద్భుతంగా అనిపిస్తున్నాయన్నారు. కాని విద్య, ఉపాధి వేతనాల్లో ఇలా అడగడుగునా అన్నింటిలో స్త్రీలు వివక్ష ఎదుర్కొంటూనే ఉన్నారన్నారు. మహిళా సంక్షేమం




ఓసం చట్టాలు ఎన్ని చేసినా దేశంలో, రాష్ట్రంలో మహిళలు దాడులకు, హత్యలకు బలవుతూనే ఉన్నారన్నారు. దేశంలో 70 శాతం మహిళలు ఏదో ఒక హింసకు గురవుతున్నారని ఒక సర్వే తేల్చి చెప్పిందన్నారు. ప్రపంచంలో అత్యధికంగా బాల్య వివాహాలు జరుగుతున్న దేశాల్లో మన దేశం మూడోస్థానంలో ఉందన్నారు. ఆహార ఉత్పత్తిలో మహిళలు 50 నుంచి 80శాతం భాగస్వాములువుతున్నారని అన్నారు. కాని వీరు 10 శాతం కంటే తక్కువ భూమి కలిగి ఉన్నారని అన్నారు. ఆకలితో అలమటించే అన్నార్తుల జాబితాలో మన దేశం 111 స్థానం దక్కించుకుందన్నారు. అన్ని రకాల ధరలు 30 నుంచి 50 శాతం పెరిగాయన్నారు. రామరాజ్యం అంటూ హిందువులను రెచ్చగొడుతున్నారన్నారు. పిఓబడ్ల్యు పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి సరోజిని ప్రసంగిస్తూ మోడి మొండి వైఖరి అవలంబిస్తూ దేశానికి అన్నం పెట్టే అన్నదాతలపై లాఠీ, తూటాలను ప్రయోగిస్తున్నారన్నారు. బిజెపి రాముడి పేరుతో రాజకీయ కుయుక్తలతో లబ్ధి పొందాలని చూస్తున్న విధానాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు. మోడీ అనుసరించే మతోన్మాద, ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా పోరాడుదామన్నారు. మన హక్కులకు, లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందానమ్నారు. ఈ సభలో తిమ్మిడి హనుమంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు, ఎన్నబోయిన శ్రీనివాసరావు, అంగిరేకుల పిచ్చయ్య, గుజ్జ పుల్లయ్య, పులిపలుపుల వెంకటమ్మ, ఉమ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం మహోత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

## భక్తులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలి




కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 18 - ప్రభాతవార్త: శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం మహోత్సవాలు వీక్షణకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కేటాయించిన విధులను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసి కార్యాలయం సమావేశ మందిరంలో శ్రీరామనవమి మహాపట్టాభిషేక కార్యక్రమాల నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కల్యాణ వేడుకల నిర్వహించు మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించి ప్రతీ సెక్టార్‌లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు చెప్పారు. భక్తులు ఒక సెక్టార్ నుంచి ఒక సెక్టార్‌కు వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆమె చెప్పారు. భక్తుల వసతిలను ఆన్‌లైన్ బుక్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు విక్రయాలు చేపట్టాలని, ఇప్పటి వరకు మహోత్సవ విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. మహోత్సవాల రోజుల్లో మాంసం, మద్యం విక్రయాలను నిలిపివేయం చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సెక్టార్ల లో విధులు నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని డీపీవోకు సూచించారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించి ప్రతీ జోన్‌కు ఒక ఎంపీవోతో పాటు నలుగురు కార్యదర్శులు నియమించినట్లు చెప్పారు. భద్రా చలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూ మ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశి ంచారు. మంచినీటి సరఫరాకు పట్టణంలో 200 మంచి నీటి కుళాయిలు ఏరానపరటు చేయాలని అన్నా రు. మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది ఏఈలు, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్పీ రోహిత్‌రాజు, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, దేవాలయం ఈవో రమాదేవి, డీఆర్వో రవీం ద్రనాథ్, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## చెక్‌పోస్టులను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### నగదు,మద్యం రవాణాను నియంత్రించాలి

ఖమ్మం,మార్చి18, ప్రభాతవార్త:- చెక్‌పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు.లోక్‌సభ సాధారణ ఎన్నికల సందర్భంగా స్థానిక కాల్వోడ్డు,నయాబజార్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి చెక్‌పోస్టును సోమవారం కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ఠ నిఘా చర్యలు చేపట్టి విస్తృత తనిఖీలు నిర్వహించాలని నగదు,మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు.పోలీస్ సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు.ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి,సిసి కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు.వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు.ప్రతి చెక్‌పోస్ట్‌లో వీడియోగ్రఫీకి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ 24గంటల పటిష్ఠ నిఘా పెట్టాలని పోలీస్ సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహశీల్దారు సిహెచ్.స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్ పరీక్షలు

### పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

విద్యావిభాగం,మార్చి18, ప్రభాతవార్త:- పదవతరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా కొనసాగాయి.జిల్లాలో ఎక్కడ ఎటువంటి ఆవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పదవతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు.జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 16582 మంది పరీక్ష వ్రాయాల్సి ఉండగా 16543 మంది పరీక్షకు హాజరయ్యారు 39 మంది గైరా హాజరయ్యారు. ప్రైవేట్‌గా 58 మంది పరీక్ష వ్రాయాల్సి ఉండగా 46మంది పరీక్షకు హాజరయ్యారు మరో 12 మంది పరీక్షకు హాజరుకాలేదు. రెగ్యులర్ విద్యార్థులు 99.76శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.97 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు పనిచేశాయి.డిఈవో పది చోట్ల తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఒక చోట డిస్ట్రిక్ లెవల్ ఆఫీసర్ అబ్జర్వర్‌లు 5చోట్ల తనిఖీలు చేశారు.మొత్తం మీద మొదటి రోజు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు వ్రాసారు.జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ నయాబజార్ ప్రభుత్వఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు .పరీక్ష కేంద్రంలో వైద్యశిభిరం, తాగునీరు,కనీస మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.ఎండల దృష్ట్యా వైద్యశిభిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందు బాటులో ఉన్నది లేనిది సిబ్బంది అడిగి తెలుసుకున్నారు.



# పోలీస్ సిబ్బందికి వారం రోజులు పాటు గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ



జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, మార్చి 18 - ప్రభాతవార్త: జిల్లా పోలీస్ సిబ్బందికి వారం రోజులపాటు గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణను సోమవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ప్రారంభించారు. ఈ శిక్షణను సుమారుగా 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తీసుకోనున్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ సిబ్బంది శారీరక దారుఢ్యం కోసం మానసికంగా బలంగా ఉండటానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు, మెలకువలను మెరుగూర్చుకోవడానికి కూడా ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చెక్‌పోస్టుల వదనద విధులు, వాహనాల ముమ్మర తనిఖీ, ఇతర పోలీసు సంబంధిత విధుల నిర్వహణ కోసం ఈ ప్రత్యేక శిక్షణను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణకు ఎంపిక చేయబడిన వారిలో ఇండోర్, అవుట్‌డోర్ తరగతులలో ప్రతిభ కనపర్చిన వారికి రివార్డు అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సామర్థ్యాన్ని మెరుగుపరు చ్కోవాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలో విద్యార్థుల ధర్నా

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 18 - ప్రభాతవార్త: కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో హాస్టల్ విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వారు కళాశాల వద్ద ధర్నా నిర్వహించారు. హాస్టల్‌లో వాటర్ ప్యూరిఫైయర్ చెడిపోవడంతో మంచినీళ్లు బయట నుంచి కొనుక్కొని తాగాల్సి వస్తుందని సమాచారం. ఈ నెలలో ఫెస్ట్ ఉండగా తేదీలు ప్రకటించిన తర్వాత ఫెస్ట్‌ను క్యాన్సిల్ చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. విద్యార్థుకు ఫెస్ట్ కోసం ఏరాన పరటులో చేసుకున్న తరుణంలో ఇలా రద్దు చేయడం పట్ల విద్యార్థులు ఆగ్రహంగా ఉన్నారు. అనేక మంది హాస్టల్ విద్యార్థులకు గొంతు నొప్పితో బాధపడుతున్నట్లు సమాచారం. అయినప్పటికీ అధికారులు ఎవరూ దీన్ని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినపడుతున్నాయి. హాస్టల్ విద్యార్థినులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. కళాశాలలో నిర్మిస్తున్న హాస్టల్ అనేక సంవత్సరాలుగా పునాదుల దశలోనే ఉండిపోయి ఉంది. విద్యార్థినులకు పాల్వంచలోని నటరాజ్‌సెంటర్‌లో ఉన్న ప్రైవేట్ భవనంలో హాస్టల్ నడుపుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఎట్టకేలకు విద్యార్థులు ధైర్యం చేసి సోమవారం కళాశాల ఎదుట కూర్చున్నారు.

## మువ్వాకు దక్కిన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్

### ఎంపి, రాష్ట్ర మంత్రులను కలిసిన మువ్వా





సత్తుపల్లి, మార్చి 18, ప్రభాతవార్త: సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన మాజీ డిసిసిబి చైర్మన్ యువ నాయకుడు మువ్వా విజయ్ బాబుకు ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవి ఇవ్వడంతో మువ్వా విజయ్ బాబు అభిమానులు పె ద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంతోపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా మువ్వా విజయ్‌బాబుకు తనకంటూ రాజకీయంగా ప్రత్యేక గుర్తింపుతో పాటు కాంగ్రెస్ పార్టీలో మంచి క్యాడర్‌ను ఏర్పాటు చేసుకున్న యువ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. దాదాపు 25 సంవత్సరాల పాటు రాజకీయ అనుభవంతో తెలుగుదేశం, బీఆర్ఎస్ పార్టీల్లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల అనుచరుడుగా ఉంటూ నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఆ పార్టీల అభివృద్ధి కోసం కృషి చేసి తనకంటూ రాజకీయంలో ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల ముందు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరడంతో ఆయన అనుచరుడిగా మువ్వా విజయ్ బాబు కూడా కాంగ్రెస్‌లో చేరి పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బలపడటానికి శ్రీనివా సరెడ్డితో పాటు మువ్వా కూడా పావులు కదపడం జరిగింది. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు సైతం ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వీరంతా కలిసికట్టుగా ఉమ్మడి ఖమ్మం జాల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పావులు కదిపి సఫలీకృ తులయ్యారు. మువ్వా విజయ్ బాబుకు ఇల్లందు నియోజ కవర్గంలో అక్కడ కోరం కనకయ్య గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ అ ధిష్ఠానం ఇంచార్జి బాధ్యతలు అప్పగించడంతో అక్కడ కోరం కనకయ్య గెలుపు కోసం కృషి చేసి గెలుపు సాధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మువ్వా విజయ్ బాబు పార్టీ కోసం కష్టపడ్డ పని తీరును గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, రవాణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్ గిడ్డంగుల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల సూచనల మేరకు మువ్వా విజయ్ బాబుకు రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్‌గా నామి నేటెడ్ పదవిని ప్రభుత్వం నియమించడం జరిగింది. మువ్వా విజయ్‌బాబు పార్టీ కోసం కష్ట పడి చేసినందుకుగాను దాదాపు 11 సంవత్సరాలపాటు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ప్రయాణం చేయడంతో పాటు జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేల గెలుపు కోసం మువ్వా చేసిన కృషి ఫలితంగా కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తించి ఈ పదవిని మువ్వాకు కట్టబెట్టడం జరిగింది. మువ్వాకు ఈ పదవి రావడంతో సత్తుపల్లి నియోజ కవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సైతం ఆయన అభిమానులు కేక్‌లు కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు.

**ఎంపి, మంత్రులను కలిసిన మువ్వా:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్ పదవుల ప్రచారంలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు మాజి డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్‌పదవి ఇవ్వడంతో సోమవారం రాజ్య సభ సభ్యులు గార పాటి రేణుకా చౌదరి, రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర భారీ మధ్య తరహా నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మీ ఆశీర్వచనాలు నాకు ఉండాలని మువ్వా వారిని కోరడం జరిగింది.